


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**తిరుపతి తొక్కిసలాట మృతుల కుటుంబాలకు..**

**నేడు పరిహారం పంపిణీ**

- టీటీడీ ఆధ్వర్యంలో రెండు బృందాలు
- ఇళ్లకు వెళ్లి చెక్కులు అందజేత

6

## పండుగ రోజైనా పదిమందినీ కలవాలి

- సంక్రాంతికి ఊరెళ్లేది అందుకే: చంద్రబాబు
- రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు
- నేడు పీ-4 కాన్సెప్ట్ పేపర్ విడుదల

2

## గ్రీన్ ఎనర్జీలో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు

2

- ఇష్టాగోష్టిలో సీఎం చంద్రబాబు వెల్లడి

# సీఎం సంక్రాంతి కానుక!

**రూ.6,700 కోట్ల బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్ - రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి**

5



ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలు - రూ.519 కోట్లు
పోలీసుల సరెండర్ లీవ్స్ బకాయిలు - రూ.214 కోట్లు
సీపీఎస్ బకాయిలు - రూ.300 కోట్లు
టీడీఎస్ పెండింగ్ బిల్లులు - రూ.265 కోట్లు
విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు - రూ.788 కోట్లు
చిన్న కాంట్రాక్టర్లకు - రూ.586 కోట్లు
అమరావతి కౌలు రైతులకు - రూ.241 కోట్లు
6 వేల మంది చిన్న వ్యాపారులకు - రూ.100 కోట్లు
ఎన్టీఆర్ వైద్యసేవకు - రూ.500 కోట్లు
విద్యుత్ శాఖకు - రూ.500 కోట్లు

# నా ఆదరవు లాక్కున్నారు!



- ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుచరులపై ఫిర్యాదు
- వారసత్వ భూమిని కబ్జా చేశారంటూ మరో మహిళ ఆవేదన
- సీఎం చంద్రబాబుకు సమస్యలు మొరపెట్టుకున్న బాధితులు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన సీఎం
- అన్న క్యాంటీన్‌కు ఇద్దరు దాతల విరాళం

3

పండుగ కానుకలో భాగంగా..

## రూ.6,700 కోట్ల బకాయిలు విడుదల

2

## ఓబన్న వీరోచిత పోరాటం..

ఈ తరానికి స్ఫూర్తి కావాలి: చంద్రబాబు

2

## ఆర్టీసీకి సీఎం డైరెక్షన్

పండుగ రద్దీ నేపథ్యంలో సూచనలు

5

## పండుగ వేళ విద్యార్థులకు తీపి కబురు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలపై మంత్రి లోకేష్ హర్షం
- ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

4



## దేశానికే తలమానికం గ్రీన్‌కో ప్రాజెక్ట్

- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కితాబు
- గ్రీన్ కో ఐఆర్ఈపీ సందర్శన

6



సెమీ కండక్టర్ రంగంలో

# రూ.14 వేల కోట్ల పెట్టుబడులు

- ఓర్వకల్లులో ప్లాంట్ ఏర్పాటు
- ముందుకొచ్చిన జపాన్‌కు చెందిన యిటోయే మైక్రో టెక్నాలజీ కార్పొరేషన్.. ఇండియాకు చెందిన హైడ్రెస్ గ్రూప్, బీఎన్ గ్రూప్

4

- మంత్రి నారా లోకేష్ సమక్షంలో హైదరాబాద్‌లో ఎంఓయూ
- సీఎం చంద్రబాబు బ్రాండ్, మంత్రి లోకేష్ కృషితో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు : మంత్రి టీజీ భరత్

పోలవరం డయాఫ్రం వాల్ పనులు

## ఈ నెలలోనే ప్రారంభిస్తాం



- 2027 సెప్టెంబర్‌కు ప్రాజెక్ట్ పూర్తి
- సీఎం చంద్రబాబు నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు

7

- జలవనరుల మంత్రి నిమ్మల స్పష్టీకరణ
- ప్రాజెక్ట్‌ను సందర్శించిన పార్లమెంటరీ కమిటీ

# గ్రీన్ ఎనర్జీలో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు

## ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

అమరావతి (చైతన్య రథం): గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శనివారం మంగళగిరిలో తెదేపా కేంద్ర కార్యాలయానికి హాజరైన ముఖ్యమంత్రి బాధిత వర్గాల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమం అనంతరం మీడియాతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో మాట్లాడారు. అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కానుందని తెలిపారు. ఈ హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని పేర్కొన్నారు. హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందన్నారు. అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని వివరించారు.



రాష్ట్రానికి పెట్టుబడుల రాక ఉత్సాహాన్నిస్తోందని అన్నారు. గ్రీన్ ఎనర్జీలో రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులు గొప్ప ముందడుగని అంటూ.. ఒక్క క్లీన్ ఎనర్జీలోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయమన్నారు. గ్రీన్కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టేకోవర్ చేయనుంది. ఇక్కడ గ్రీన్ అమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారు. ఈ ప్లాంట్‌పై రూ.25 వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంపై రాష్ట్రాన్ని మార్కెట్ చేసేందుకు దావోస్ పర్యటన ఉపయోగపడుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రపంచ స్థాయి సంస్థలతో నెట్‌వర్క్ జరపడం ద్వారా మన దగ్గరున్న అవకాశాలను అందరికీ తెలిసేలా చేయవచ్చని, తద్వారా పెట్టుబడులకు అవకాశం ఉంటుందన్నారు. గ్రీన్ ఎనర్జీ, బయో ఫ్యూయల్స్ రంగంలో ఉన్న అన్ని అవకాశాలనూ సద్వినియోగం చేసుకుంటున్నామని వివరించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో 5 వేల ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న బయో కంప్రెస్డ్ గ్యాస్ ద్వారా రైతులకు ఎకరానికి రూ.30 వేలు కౌలు లభిస్తుందని, తరువాత ఆ వ్యర్థాలు ఎరువులగానూ ఉపయోగపడుతాయని వివరించారు. కుప్పంలో ప్రతి ఇంటికీ పిఎం సూర్యఘర్ కార్యక్రమం చేపట్టామని, రాష్ట్రమంతటా దీన్ని విస్తరిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి సబ్సిడీతో సూర్యఘర్ కార్యక్రమం చేపడతామని వివరించారు. ఇతర వర్గాల ప్రజలకు ప్రభుత్వ పెట్టుబడితోనే పథకం అమలుకు ఆలోచన చేస్తున్నామని, పెట్టుబడి తిరిగి వచ్చే వరకు ఆ విద్యుత్‌లో కొంత భాగాన్ని ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. రెండు కిలోవాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి రూ.1.15 లక్షలు ఖర్చవుతుంది. ఇందులో కేంద్ర సబ్సిడీ పోగా మిగిలింది లబ్ధిదారులు భరించాలి. సోలార్‌తో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను కొంత కాలం ప్రభుత్వానికి ఇవ్వడం ద్వారా 100 శాతం సబ్సిడీ వచ్చేలా ప్రణాళిక రచిస్తున్నాం. సోలార్ విద్యుత్‌తో ప్రతి ఒక్కరి ఇంట్లో ఆదాయం పొందే పైలట్ ప్రాజెక్టును ఇటీవల కుప్పంలో ప్రారంభించాం. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ స్వాపింగ్ విధానం ద్వారా ప్రతి ఒక్కరూ ఆదాయం పొందవచ్చు. ఇది సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అవుతుంది. కుప్పంలో దీన్ని పైలట్‌గా చేపడుతున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.




### పండుగ కానుకలో భాగంగా...

## రూ.6700 కోట్ల బకాయిలు విడుదల

అమరావతి (చైతన్య రథం): సంక్రాంతి కానుకగా రాష్ట్రంలో వివిధ వర్గాలుకు ఆర్థిక మేలు చేకూరే నిర్ణయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆ విషయాన్ని సీఎం తన ఎక్స్ వేదికపై పోస్టు చేస్తూ.. 'సంక్రాంతి పండుగ సమయంలో రాష్ట్రంలో వివిధ వర్గాలకు మేలు చేసేలా నేడు ఆర్థికపరమైన నిర్ణయం తీసుకోవడం సంతోషాన్ని ఇచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, చిరు వ్యాపారులు, చిన్న కాంట్రాక్టర్లు, పోలీసు సిబ్బందికి బకాయిలు చెల్లించేందుకు రూ.6700 కోట్లు విడుదల చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులు, అనేక సవాళ్లు ఉన్నా కూడా వారికి మేలు చేయాలనేదే ఈ ప్రయత్నం. నిధుల విడుదలకు నేడు తీసుకున్న ఈ నిర్ణయం లక్షల మంది ఇళ్లల్లో సంతోషాన్ని తెస్తుంది. పండుగ పూట వారి ఆనందం మాకు అత్యంత సంతృప్తినిస్తుంది. ప్రతి వర్గానికి మేలు చేసేలా నిరంతరం శ్రమిస్తామని, ప్రజల సంతోషం కోసం ప్రతిక్షణం పనిచేస్తామని తెలుపుతూ అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు.

# పండుగరోజైనా పదిమందినీ కలవాలి

- సంక్రాంతికి ఊరెళ్లేది అందుకే: చంద్రబాబు
- రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు
- నేడు పీ-4 కాన్సెప్ట్ పేపర్ విడుదల



విజయవాడ (చైతన్య రథం): తెలుగు ప్రజలందరికీ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరిలో సంక్రాంతి కొత్త వెలుగులు, ఆనందం నింపాలని ఆకాంక్షించారు. పండగ సమయంలో ఊరెళ్లి అందరితో సంతోషంగా గడపాలని.. అందుకే తాను ప్రతి సంక్రాంతికి ఊరికి వెళ్తున్నట్టు చంద్రబాబు వెల్లడించారు.

"పండగ సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఊరు వెళ్లి నలుగురితో కలవటం అలవాటు చేసుకోవాలి. అందుకే నేను ప్రతి సంక్రాంతికి మా ఊరికి వెళ్తాను. ఊరు వెళ్లే సంప్రదాయానికి భువనేశ్వరే కారణం. పాతికేళ్ల క్రితం ఆమె పట్టుబట్టి మొదలు పెట్టిన ఈ సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటిస్తున్నాం. మానవ సంబంధాలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో ఒకచోట అంతా కలవటం, మాట్లాడుకోవడం ఎంతో అవసరం. మనం ఆనందంగా పండగ చేసుకునేటప్పుడు ఊరిలో పేద వారు కూడా ఆనందంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉంది. వారికి చేయూతనిచ్చి నిలబెట్టాల్సిన బాధ్యత మిగిలినవారిపై ఉంది. ఈ విధానం ప్రోత్సహించడానికే పీ4 కాన్సెప్ట్ పేపర్ను ఆదివారం విడుదల చేస్తున్నాం. దీనిపై అన్నిస్థాయిల్లో చర్చ జరిగాక అమల్లోకి తెస్తాం"అని చంద్రబాబు తెలిపారు. ఉన్నతస్థానాల్లో ఉన్న వాళ్లు అట్టడుగున ఉన్న వాళ్లకు చేయూతనిచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని అన్నారు.

ఈసారి మరింత ఎక్కువ పండుగ సందడి కనిపిస్తోందని,పొరుగు రాష్ట్రాలనుంచి సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు రాష్ట్ర పరిధిలో అదనపు రవాణా సౌకర్యాలపై చర్చిస్తున్నామని అన్నారు. రోడ్ల మరమ్మతుల విషయంలో చాలావరకు మార్పు తేగలిగామని, వచ్చే నెలాఖరు నాటికి గుంతలు లేని రహదారుల పనులు పూర్తి చేస్తామన్నారు. దశల వారీగా అన్ని రహదారుల పనులు పూర్తి చేస్తామని, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. వెల్దీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానంగా వివరిస్తూ.. గతంలో చేపట్టిన హ్యాపీ సండే వంటి కార్యక్రమాలు మళ్లీ నిర్వహిస్తామన్నారు. హ్యాపీ సండే, కమ్యూనిటీ ఫ్రెండ్‌షిప్ వంటి కార్యక్రమాలతో ప్రజల మధ్య అనుబంధాలు, స్నేహాలు పెంచుతామని, సెల్ ఫోన్లకు ప్రజలు బానిసల్లా మారి పోతుండటంతో.. లైఫ్ మరీ మెకానికల్‌గా అయిపోవడం బాధాకరమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఇక గ్రామ, వార్డు సచివాలయాలను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటామని, మిగులు ఉద్యోగులను సంబంధిత శాఖలకు పంపుతామన్నారు. ప్రజలకు సంబంధించిన డాటా ద్వారా వారికి నేరుగా సంక్షేమ కార్యక్రమాలు, జీవన ప్రమాణాలు పెంచే కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రతి ఇంటినీ జీయోట్యాగ్ చేసి... ప్రతి వ్యక్తి, ప్రతి ఇల్లు యూనిట్‌గా కార్యక్రమాలు చేపడతామని, డ్రోన్, ఏఐ, ఐఓటి, సిసి కెమారాలు, అధార్‌వంటి వాటి ద్వారా ప్రభుత్వ సేవల్లో, ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తామని హామీ ఇచ్చారు ప్రజల సమాచారాన్ని రియల్‌టైంలో మానిటరింగ్, అనాలసిస్ చేయడం ద్వారా పాలన మెరుగు అవుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.



### ఓబన్న వీరోచిత పోరాటం..

## ఈ తరానికి స్ఫూర్తి కావాలి: చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): తెలుగువారి ఆత్మగౌరవం కోసం వీరోచిత పోరాటం సలిపిన వడ్డె ఓబన్న కథ నేటి తరాలకు స్ఫూర్తి కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. వడ్డె ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. '1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారు. కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారు వడ్డే ఓబన్న, అనాటి రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారింగా నిర్వహించేందుకు నిర్ణయించాం. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను స్మరించుకుందాం' అంటూ పోస్టులో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి చంద్రబాబు నివాళి అర్పించారు. కార్యక్రమానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

చైతన్యరథం

# నా ఆదరవు లాక్కున్నారు!

- ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుచరులపై ఫిర్యాదు
- వారసత్వ భూమిని కబ్జా చేశారంటూ మరో మహిళ ఆవేదన
- సీఎం చంద్రబాబుకు సమస్యలు మొరపెట్టుకున్న బాధితులు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన సీఎం
- అన్న క్యాంటీన్‌కు ఇద్దరు దాతల విరాళం






అమరావతి (చైతన్య రథం): '2014లో స్పీకర్‌గా ఉన్న సమయంలో కోడెల శివప్రసాద్ రావు నరసరావుపేట బస్టాండ్ ఎదురుగా ఉన్న మార్కెట్ యార్డులో షాపు ఏర్పాటుకై కొంత స్థలమిచ్చారు. అందులో చిన్నపాటి టిఫిన్ హోటల్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నా. కానీ 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక హోటల్‌పై కన్నేసిన అప్పటి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మనుషులు దౌర్జన్యంగా లాక్కున్నారు. భర్తను కోల్పోయి ఏ ఆధారంలేని నాలాంటి అభాగ్యురాలు నుంచి దౌర్జన్యంగా హోటల్ లాక్కున్న వైసీపీ నేతలు సుబ్బారెడ్డి, లక్షణ్‌రెడ్డిపై చర్యలు తీసుకుని.. హోటల్ నాకు అప్పగించేలా చేయండి' అని వీరవల్లి వెంకాయమ్మ అనే మహిళ సీఎం చంద్రబాబుకు విన్నవించారు. హోటల్ దగ్గరకు వెళ్లిన ప్రతిసారీ దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు.

మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు. ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి ఆర్థికసాయం అందించారు. దివ్యాంగులు, వృద్ధులు, ఇతర బాధిత వర్గాలనుంచి వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.

పల్నాడు జిల్లా, దుర్గి మండలం మంగాపురంలో తనకు వారసత్వంగా వచ్చిన ఐదెకరాల పొలంలోకి గ్రామంలోని కొందరు వ్యక్తులు దిగనీయకుండా దాడికి పాల్పడుతున్నారని, గతంలో తన తల్లిని కూడా చంపారని మాచర్లకు చెందిన యరిపల్లి ముత్యాలమ్మ సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. 2009లో కూడా ఒకసారి తనను చంపేందుకు కుట్ర పన్నారన్నారు. పొలం సమస్యపై దుర్గి ఎమ్మార్వోను ఆశ్రయించినా ఎటువంటి చలనం లేదని వాపోయారు. బాధితుల సమస్యలు విన్న సీఎం పరిష్కారానికి హామీ ఇచ్చారు.





## అన్నక్యాంటీన్‌కు విరాళాలు

అన్న క్యాంటీన్‌కు మొక్కపాటి శేషగిరిరావు, రాధాకృష్ణ అనే ఇద్దరు దాతలు రూ.లక్ష చొప్పున విరాళం ఇచ్చారు. చెక్కులను సీఎం చంద్రబాబుకు అందించారు. పేదల కడుపు నింపే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ప్రభుత్వానికి మద్దతుగా ముందుకొచ్చినందుకు శేషగిరిరావు, రాధాకృష్ణను సీఎం చంద్రబాబు అభినందించారు.













- ఓర్వకల్లులో ప్లాంట్ ఏర్పాటు
- ముందుకొచ్చిన జపాన్‌కు చెందిన యిటోయే మైక్రో టెక్నాలజీ కార్పొరేషన్.. ఇండియాకు చెందిన హైడ్రైస్ గ్రూప్, బీఎన్ గ్రూప్
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో హైదరాబాద్‌లో ఎంఓయూ
- సీఎం చంద్రబాబు బ్రాండ్, మంత్రి లోకేష్ కృషితో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు
- మంత్రి టీజీ భరత్ వెల్లడి

# సెమీ కండక్టర్ రంగంలో రూ.14 వేల కోట్ల పెట్టుబడులు

అమరావతి (చైతన్యరథం): కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో రూ.14 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదిరిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు.

సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్‌కు చెందిన యిటోయే మైక్రో టెక్నాలజీ కార్పొరేషన్.. ఇండియాకు చెందిన హైడ్రైస్ గ్రూప్, బీఎన్ గ్రూప్ కలిసి రాష్ట్ర ప్రభుత్వంతో హైదరాబాదులో మంత్రి నారా లోకేష్ సమక్షంలో శనివారం ఎంఓయూ కుదుర్చుకున్నట్లు మంత్రి టీజీ భరత్ చెప్పారు. అమరావతిలో గత నెలలో మంత్రి లోకేష్‌తో కంపెనీ ప్రతినిధులు సమావేశమై పెట్టుబడులు పెట్టే విషయంపై చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. రూ. 14వేల కోట్ల ఈ భారీ సెమీ కండక్టర్ పరిశ్రమ ఇండియాలో మొదటిసారిగా మన రాష్ట్రంలో ఏర్పాటు కానుందన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తో, మంత్రి లోకేష్ కృషితో రాష్ట్రానికి ఈ ప్రాజెక్టును తీసుకొచ్చామని మంత్రి భరత్ తెలిపారు కర్నూలు జిల్లా ఓర్వకల్లులో పెట్టబోయే ఈ భారీ సెమీ కండక్టర్ ప్రాజెక్టును రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేసే దిశలో ముందుకు వెళుతున్నామన్నారు. ఈ ప్రాజెక్టు రావడంతో పాటు మరిన్ని పరిశ్రమలు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌కు రానున్నాయన్నారు. ఈ సెమీ కండక్టర్ పరిశ్రమ వల్ల వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కనున్నాయని తెలిపారు. రాయలసీమలోని ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ పెట్టుబడులకు ఎంతో అనుకూలమైన ప్రాంతమన్నారు. మంత్రి లోకేష్ దూరదృష్టితోనే ఈ భారీ ప్రాజెక్టు తీసుకురావడం సాధ్యమైందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పారిశ్రామిక అభివృద్ధిని పెంచడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు ఒక్కొక్కటిగా అడుగులు పడుతున్నాయన్నారు.

## పండుగ వేళ విద్యార్థులకు తీపి కబురు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలపై మంత్రి లోకేష్ హర్షం
- ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు



అమరావతి (చైతన్యరథం): సంక్రాంతి పండుగ ముందు విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు తీపి కబురు అందించారని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోవటంపై ఎక్స్‌లో మంత్రి లోకేష్ స్పందించారు.

కంసమామ మోసం చేసి పోతే మన చంద్రన్న న్యాయం చేస్తున్నారు. జగన్‌రెడ్డి ఫీజు బకాయిలు పెట్టి లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడారు. ఆయన పెట్టిన బకాయిలు ప్రజా ప్రభుత్వం తీర్చాలని రోడ్డెక్కిన ఘనత కూడా ఆయనకే దక్కింది. గత పాలకులు చేసిన పాపాలకు విద్యార్థులు బలి కాకూడదని నేను విద్యాశాఖా మంత్రి అయిన వెంటనే కాలేజీ యాజమాన్యాలతో చర్చలు జరిపి సర్టిఫికెట్లు ఇచ్చే ఏర్పాట్లు చేసాం. దశల వారీగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తాం అని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ రూ.788కోట్లు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నాం. పండుగ వేళ విద్యార్థులకు తీపి కబురు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు.. అంటూ మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.


## చిరస్మరణీయుడు వడ్డే ఓబన్న

**- మంత్రి లోకేష్ నివాళులు**

అమరావతి (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధులు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేనాధిపతి వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. ఆ మహనీయుడికి నివాళిగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలను నిర్వహిస్తోందన్నారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్ట మొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. ఆయన చరిత్ర చిరస్మరణీయం అన్నారు. వడ్డే ఓబన్న నిర్దేశించిన విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజం నిర్మాణం కోసం కృషిచేద్దామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## బుక్ ఫెయిర్‌ను సందర్శించిన పవన్‌కళ్యాణ్

- తెలుగు సాహిత్యం, వివిధ రచనల కొనుగోలు
- 'మ్యాన్స్ సెర్చ్ ఫర్ మీనింగ్' పుస్తకంపై ఆసక్తి



విజయవాడ(చైతన్యరథం): ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పుస్తకాలంటే అమితమైన ప్రేమ. పుస్తక ప్రియుడైన ఆయన శనివారం ఉదయం విజయవాడ బుక్ ఫెయిర్‌ను సందర్శించారు. దాదాపు రెండున్నర గంటల పాటు పలు పుస్తక కేంద్రాలకు వెళ్లి పుస్తకాలు కొనుగోలు చేశారు. ప్రతి స్టాల్‌లో పుస్తకాలను పరిశీలించారు. తెలుగు, హిం దీ, ఇంగ్లీష్ పుస్తకాలు కొనుగోలు చేశారు. తెలుగు సాహిత్యానికి సంబంధించి పలు పుస్తకాలను పరిశీలించారు. ప్రముఖ రచయితల నుంచి యువ రచయితల వరకూ పలువురి రచనలను కొనుగోలు చేశారు. అదేవిధంగా ప్రాచీన సాహిత్యంపై వెలువరించిన విశ్లేషణలు, పరిశీలన పుస్తకాలను ఎంచుకున్నారు. వీటితో అనువాద సాహిత్య పుస్తకాలు, నిఘంటువులు, ఆధ్యాత్మిక సంబంధిత రచనలు పరిశీలించి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా తనకు ఎంతో నచ్చిన 'మ్యాన్స్ సెర్చ్ ఫర్ మీనింగ్' పుస్తకం చూసి ఎంతో సంతోషించారు. విక్టర్ ఈ.ఫ్రాంకిల్ రాసిన ఈ పుస్తకం చదివితే నిరాశా నిస్పృహలు అధిగమించి ఆశావాద భావన కలుగుతుందని చెప్పారు. మనం బాధ నుంచి తప్పించుకోలేం..దాని నుంచి తట్టుకుని జీవితంలో ఎలా ముందుకుసాగాలో తన అనుభవాల ద్వారా తన రచనలో వివరించాడు.

రెండో ప్రపంచ యుద్ధకాలంలో నాజీల నిర్బంధాల్లో ఉన్న ఫ్రాంకిల్ ఎలా భవిష్యత్ జీవితాన్ని నిలుపుకున్నాడో ఆ రచన తెలుపుతుందని చెబుతూ బహుమతిగా ఇవ్వడానికి ఉంటాయని ఎక్కువ సంఖ్యలో వాటిని కొను గోలు చేశారు. అదేవిధంగా భారతీయ చట్టాలు, చరిత్ర, రాజకీయ, పబ్లిక్ పాలసీ, శాస్త్ర సాంకేతిక, వ్యవసాయ, వృక్ష, పర్యావరణ సంబంధిత పుస్తకాలపై ప్రత్యేక ఆసక్తి చూపా రు. ఆయన వెంట విజయవాడ నగర కమిషనర్ రాజశేఖర్‌బాబు, బుక్ ఫెయిర్ నిర్వాహకులు ఎమెస్కో విజయ్‌కుమార్, టి.మనో హరనాయుడు, లక్ష్మయ్య, బాబ్జీ తదితరులు ఉన్నారు.



# ఆర్టీసీకి సీఎం డైరెక్షన్

## పండుగ రద్దీ నేపథ్యంలో సూచనలు

అమరావతి (చైతన్య రథం): సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బస్సులు తీసుకొని ప్రయాణికులను ప్రధాన పట్టణాల నుంచి పల్లెలకు పంపేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు, రవాణా శాఖ అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఫిట్నెస్ ఉన్న బస్సులను ఎంపిక చేసి వాటి ద్వారా ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు పంపే ఏర్పాట్లు చేయాలని సూచించారు. రద్దీ తీవ్రంగావున్న మార్గాల్లో ఈ తరహా ఏర్పాట్లతో ప్రజలకు కొంతమేర ఇబ్బందుల్లేకుండా ఉంటుందని అభిప్రాయపడ్డారు. సంక్రాంతి పండుగకు తెలంగాణ సహా ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి ఏపీకి పెద్ద ఎత్తున ప్రజలు వస్తున్నారు. ప్రయాణికుల రద్దీతో ఏపీలోని ప్రధాన నగరాలైన విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం సహా పలు నగరాల్లో బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. నగరాలు, పట్టణాల నుంచి సొంత గ్రామాలకు వెళ్లేందుకు వస్తున్న లక్షలాదిమంది ప్రయాణికులకు ఆర్టీసీ బస్సులు సరిపోవడం లేదు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు అధికారులకు సూచనలు చేశారు.

### ఆ బాధ్యత రవాణా శాఖ అధికారులదే: ఆర్టీసీ ఎండీ

సీఎం చంద్రబాబు ఆదేశాల నేపథ్యంలో ఆర్టీసీ, రవాణా, పోలీసు శాఖ అధికారులతో సంస్థ ఎండీ ద్వారకా తిరుమల రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బస్టాండ్లలో రద్దీపై వారితో చర్చించారు. రద్దీ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. బస్టాండ్లలో ప్రయాణికులు నిరీక్షించకుండా వెంటనే బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం అవసరమైన చోట్ల ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు విద్యాసంస్థల బస్సుల బాధ్యత రవాణా శాఖ అధికారులదేనని.. కండిషన్లో ఉన్న వాటినే తీసుకోవాలని ఆదేశించారు.

# సీఎం సంక్రాంతి కానుక!

**రూ.6,700 కోట్ల బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ◆ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి**



అమరావతి (చైతన్య రథం): సంక్రాంతి కానుకగా వివిధ వర్గాలకు చెందిన బిల్లుల బకాయిలు రూ.6,700 కోట్ల విడుదలకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. శనివారం ఉండవల్లిలో ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుదీర్ఘ సమీక్ష అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్ పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు మరియు పెండింగ్ బిల్లుల విడుదలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దాదాపు 3 గంటల పాటు సమీక్ష నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, పోలీసులు, చిన్న చిన్న కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు మరియు అమరావతి రైతులకు కౌలు బకాయిలు మొత్తం రూ.6,700 కోట్ల విడుదల చెల్లింపునకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారన్నారు. ఇందులో ఉద్యోగుల జిపిఎఫ్, సరెండర్ లీవ్, సిపిఎస్ బకాయిలు మొత్తము రూ.1300 కోట్లు విడుదల చేస్తున్నట్టు ఆయన తెలిపారు. జీపీఎఫ్ బకాయిలు రూ.519 కోట్లు, పోలీస్ సరెండర్ లీవ్ బకాయిలు రూ.214 కోట్లు, సిపిఎస్ బకాయిలు రూ.300 కోట్లు, టీడీఎస్ బకాయిలు రూ.265 కోట్లు విడుదల చేస్తున్నామన్నారు. 6.50 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చే విధంగా ఫీజు రీయింబర్స్మెంట్ మరియు ఎస్సీ ఎస్టీ స్కాలర్షిప్ బకాయిలు రూ.788 కోట్లు, విద్యుత్ శాఖ రాయితీ బకాయలు రూ.500 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ బకాయిలు రూ .400 కోట్లు, డ్రగ్స్ మరియు మెడిసిన్స్ బకాయిలు రూ.100 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల ఎంతోమంది చిన్నచిన్న కాంట్రాక్టర్లు కనీసం 5 నుంచి 10 లక్షల లోపు బిల్లులు కూడా అందకుండా పలు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఆ విధంగా ఇబ్బంది పడుతున్న 26 వేల మందికి లబ్ధి చేకూర్చే విధంగా రూ.586 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. 651 ఎమ్మెస్ఎంఈలకు మరియు మరో 6000 మంది మైక్రో ఎంటర్ప్రెన్యూర్లకు లబ్ధి చేకూర్చే విధంగా రూ.90 కోట్ల పెండింగ్ బకాయిలను విడుదల చేస్తున్నామన్నారు. అదేవిధంగా అమరావతి రాజధానికి, గన్నవరం ఎయిర్పోర్ట్ కు భూములు ఇచ్చిన రైతుల కౌలు బకాయిలు రూ .241 కోట్ల చెల్లింపుకు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

గత ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక స్థితి చిన్నాభిన్నం అయ్యిందని, అటువంటి పరిస్థితులను చక్కదిద్ది రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారాన్నారు. ఒకవైపు రూ.10 లక్షల కోట్ల బకాయిలు మరియు వాటిపై ప్రతిరోజూ వడ్డీ చెల్లించడంతోపాటు మరో రూ.1.30 వేల కోట్ల బకాయిల ఒత్తిడి ప్రభుత్వంపై ఉందన్నారు. వీటికితోడు గత ప్రభుత్వం 60:40 వాటాతో అమలు చేయాల్సిన 94 కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి కేంద్ర వాటాను పొంది రాష్ట్ర వాటాను చెల్లించకపోవడం వల్ల ఆ పథకాలన్నీ నిలిచిపోవడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి రూ.6000 కోట్లను కేంద్రానికి జమ చేసి 73 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# నారావారిపల్లిలో యూనియన్ బ్యాంక్ ఏటీఎం ప్రారంభించిన భువనేశ్వరి



చంద్రగిరి (చైతన్యరథం): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంను సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శనివారం ప్రారంఢించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భువనేశ్వరి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్పెషల్ ఆఫీసర్ సుశీల దేవి హాజరయ్యారు. ముందుగా నారా భువనేశ్వరి, ఎమ్మెల్యే పులివర్తి నానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఏటీఎంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం వేదపండితులు నారా భువనేశ్వరి, ఎమ్మెల్యే పులివర్తి నానికి వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధే లక్ష్యంగా గోకులాల నిర్మాణం

- ◆ **సబ్సిడీ రుణాలపై అవగాహన పెంచుకోవాలి**
- ◆ **రైతులు, పశువుల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలి**
- ◆ **మంత్రి కొలుసు పార్థసారథి పిలుపు**
- ◆ **రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులాన్ని ప్రారంభించిన మంత్రి**



ఆగిరపల్లి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం పలు చర్యలు చేపట్టిందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. శనివారం ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ఆగిరపల్లి మండలం నెక్కలం గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్డును మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గోకులాలకు పూర్వవైభవం తెచ్చేందుకు అడుగులు వేస్తోందన్నారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకల పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీగోకులం పేరిట షెడ్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. పాడి రైతులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందించే ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్క పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



పశువుల షెడ్ల నిర్మాణానికి రైతులు సహకరించి పశువుల పెంపకంతో దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. పశు సంవర్ధక శాఖ, జాతీయ లైఫ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో ఔత్సాహిక రైతులకు, పశువుల పెంపకందారులకు, నిరుద్యోగులకు ప్రోత్సాహంగా ప్రభుత్వం పలురకాల రుణాలు అందజేస్తోందన్నారు. వీటిని పశువుల పెంపకందారులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చే ప్రోత్సాహకాలను సన్న, చిన్నకారు రైతులు అంది పుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలపై అవగాహన పెంచుకుని. తద్వారా వ్యాపారాభివృద్ధి చేసుకొని ఆర్థికంగా ఎదగాలని రైతులకు మంత్రి పిలుపునిచ్చారు.

బ్యాంకర్లు, ఇతర ప్రభుత్వ అధికారులు కలిసి నెలకోసారి సమావేశం ఏర్పాటు చేసి రైతులకు రుణాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆధునిక టెక్నాలజీ జోడించి వ్యాపారం చేస్తే అత్యధిక లాభాలు అంది పుచ్చుకోవచ్చని మంత్రి సూచించారు. గొర్రెలు,మేకలు, పశువుల, మూగ జీవుల ఫామ్స్ నిర్మాణానికి కోటి రూపాయలు వరకు రుణాన్ని 50శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తుందన్నారు. దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలపై గ్రామ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిర బాధ్యత బ్యాంకర్లు, ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు. రైతులకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు తిరస్కరిస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు. బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో పశుసంవర్ధక అధికారులు, స్థానిక టీడీపీ నాయకుడు శ్రీనివాస్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో మంత్రుల మర్యాదపూర్వక భేటీ



నెల్లూరు (చైతన్యరథం): దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. రామనారాయణ రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో నారాయణ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామనారాయణరెడ్డి.. నారాయణకు ఆత్మీయంగా స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. సుమారు గంటపాటు ఇరువురు నేతలు పలు అంశాలపై చర్చించారు. నారాయణ వెంట నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్, టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి కూడా ఉన్నారు.

చైతన్యరథం

# దేశానికే తలమానికం గ్రీన్‌కో ప్రాజెక్ట్

- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కితాబు
- ఒకే చోట సోలార్, విండ్, హైడల్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి
- ప్రాజెక్ట్ పూర్తయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేల మందికి ఉపాధి
- మూడోవంతు రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చే ప్రాజెక్ట్ ఇది
- అటవీ, రెవెన్యూ శాఖల మధ్య వివాదానికి త్వరలోనే పరిష్కారం
- గ్రీన్ పవర్ ఉత్పత్తి విషయంలో దేశానికే ఈ ప్రాజెక్ట్ ఆదర్శం
- గ్రీన్ కో ఐఆర్ఈపీని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి



కర్నూలు (చైతన్యరథం): ఉమ్మడి కర్నూలు జిల్లాలో గ్రీన్ కో సంస్థ నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ (ఐఆర్ఈపీ) మన దేశానికే తలమానికమైన ప్రాజెక్ట్ అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఒకే చోట సోలార్, విండ్, హైడల్... ఇలా మూడు విభాగాల్లో విద్యుత్ ఉత్పత్తి అయ్యేలా ప్రాజెక్ట్‌ను డిజైన్ చేసిన విధానం అద్భుతం. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే రాష్ట్రానికి కావాల్సిన విద్యుత్ అవసరాల్లో మూడో వంతు తీర్చవచ్చు. ఈ మెగా పవర్ ప్రాజెక్ట్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 50 వేల మంది వరకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తున్న గ్రీన్ కో సంస్థకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ ఉత్పత్తి రంగంలో శిలాజ ఇంధనాల బదులు పునరుత్పాదక శక్తి ఇంధన విభాగమే ముందంజలో ఉంటుందని, గ్రీన్ పవర్ ఉత్పత్తి విషయంలో దేశానికే ఈ ప్రాజెక్ట్ ఆదర్శంగా నిలుస్తుందని కితాబిచ్చారు. శనివారం ఉమ్మడి కర్నూలు జిల్లాలో గ్రీన్ కో సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌ను పవన్ పరిశీలించారు. సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ సైట్‌ను ఏరియల్ వ్యూ ద్వారా అధికారులతో కలిసి పరిశీలించారు.


అనంతరం మీడియాతో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఇది రాష్ట్రానికే పేరు తెచ్చే ప్రాజెక్టు అన్నారు. ఇప్పటి వరకు మన దేశంలో గ్రీన్ కో సంస్థ రూ.లక్షన్నర కోట్లు పెట్టుబడి పెట్టింది. మన రాష్ట్రంలో రూ.30 వేల కోట్లు పెట్టుబడులు పెట్టారు. మరో రూ.20 వేల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ఒక్క పిన్నాపురం ప్రాజెక్టులోనే దాదాపు రూ. 12వేల కోట్లు పెట్టుబడులు పెట్టారు. మరో రూ. 10 వేల కోట్లు పెట్టుబడులు పెట్టాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఇప్పటి వరకు 12 వేల మందికి ఉపాధి కల్పించారని పవన్ తెలిపారు.

## కేంద్రానికి విన్నవించాం

ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపుతో ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైంది. ఐటీ తరవాత ఆయన ఎక్కువ ఫోకస్ చేసింది గ్రీన్ ఎనర్జీ పరిశ్రమపైనే. గ్రీన్ కో ఎండీ చలమలశెట్టి అనిల్ ఈ ప్రాజెక్ట్ గురించి చెప్పగానే వెంటనే మొదలుపెట్టాలని సీఎం ప్రోత్సహించారు. చాలా తక్కువ కాల వ్యవధిలో ఈ ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. మొత్తం 2,800 ఎకరాల్లో నిర్మిస్తున్న ప్రాజెక్టు ఇది. ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదు. 2800 ఎకరాల్లో 1700 ఎకరాలను ప్రభుత్వం, రైతుల నుంచి గ్రీన్ కో సంస్థ కొనుగోలు చేసింది. కేంద్రం అనుమతితోనే 365 హెక్టార్ల అటవీ భూమిని సంస్థ కొనుగోలు చేసింది. అందుకు నెల్లూరులో రూ.36 కోట్ల విలువైన భూమిని సంస్థ.. ప్రభుత్వానికి ఇచ్చింది. ఫారెస్టు, రెవెన్యూ మధ్య 45 హెక్టార్ల భూమి వివాదంలో ఉంది. 1962 నుంచి ఈ వివాదం నడుస్తోంది. ఈ భూమి మాదంటే మాది అని రెవెన్యూ, అటవీ శాఖలు అంటున్నాయి. అందులో 11.49 ఎకరాలు రైతుల నుంచి గ్రీన్‌కో కంపెనీ కొనుగోలు చేసింది. ఈ వివాదం పరిష్కరించాలని కేంద్రానికి విన్నవించాం. అలాగే వివాద పరిష్కారానికి మా వంతు సహకారం అందిస్తామని పవన్ చెప్పారు.

## గొప్ప పర్యాటక కేంద్రంగా..

ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టును పరిశీలించాను. గని సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజ్, పవర్ హౌస్ చూశాను. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు గొప్ప పర్యాటక కేంద్రంగా, విజ్ఞాన కేంద్రంగా మారబోతోంది. వేలాది మంది ఉపాధి కల్పిస్తున్న ఈ ప్రాజెక్ట్ లో చిన్న చిన్న వివాదాలు ఉంటే మా ప్రభుత్వం తరపున సహకరించి పరిష్కరిస్తాం. సీఎస్ఆర్ కింద గ్రీన్ కో చాలా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తోంది. పాఠశాల అభివృద్ధి, సేంద్రియ సాగు, గో సంతతి పెంచేలా చూడాలని నా తరపున కోరుతున్నా. అలాగే కర్నూలు, కడప జిల్లాల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని మా దృష్టికి వచ్చింది. అన్ని జిల్లాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తాం. ఎవరైతే ప్రభుత్వ, అటవీ భూములు అక్రమించారో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పవన్ స్పష్టం చేశారు.



## స్వయంగా కారు నడుపుతూ...

మధ్యాహ్నం 12 గంటలకు ఓర్వకల్లు విమానాశ్రయం చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఓర్వకల్లు, గని సోలార్ విద్యుత్ ప్రాజెక్టుతో సహా పిన్నాపురం, గుమ్మటంతాండ గ్రామాల మధ్య నిర్మించిన పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టును ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. అనంతరం అప్పర్ రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు చేరుకొని అక్కడి నుంచి రోడ్డు మార్గంలో అప్పర్ ఇన్‌టెక్ వ్యూ పాయింట్ వద్ద ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం పవన్ కళ్యాణ్ స్వయంగా కారు నడుపుతూ పవర్ హౌస్‌కు చేరుకున్నారు. ప్రాజెక్టు వివరాలను సంబంధిత అధికారులు ప్రజెంటేషన్ ద్వారా పవన్ కళ్యాణ్‌కి వివరించారు. ప్రాజెక్టులో పని చేసే కార్మికులతో సరదాగా ముచ్చటించి వారితో పవన్ సెల్ఫీలు దిగారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన రెడ్డి, కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీలు బిందు మాధవ్, ఆదిరాజ్ సింగ్ రాణా, గ్రీన్ కో కంపెనీ ఎండీ చలమలశెట్టి అనిల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# నేడు మృతుల కుటుంబాలకు పరిహారం

- టీటీడీ ఆధ్వర్యంలో రెండు కమిటీల ఏర్పాటు
- స్వయంగా సందర్శించి చెక్కుల పంపిణీ
- కాంట్రాక్టు ఉద్యోగాలకు వివరాల సేకరణ

తిరుమల(చైతన్యరథం): తిరుపతి తొక్కి సలాట ఘటనలో మృతిచెందిన ఆరుగురి కుటుంబాలకు టీటీడీ బోర్డు నిర్ణయం మేరకు ఆదివారం పరిహారం చెక్కుల పంపిణీ ప్రారంభం కానుంది. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం తిరుమలలోని తన క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడుఆధ్వర్యంలో బోర్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు.

ఆరుగురు మృతుల కుటుంబాలను కలిసి స్వయంగా చెక్కులను పంపిణీ చేసేందుకు కొంతమంది బోర్డు సభ్యులతో రెండు కమి టీలను ఏర్పాటు చేశారు. వైజాగ్, నర్సీపట్నం సందర్శించే బృందంలో బోర్డు సభ్యులు జోతుల నెహ్రూ, జంగా కృష్ణ మూర్తి, పనబాక లక్ష్మి, జానకీదేవి, మహేందర్‌రెడ్డి, ఎం.ఎస్.రాజు, భాను ప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

తమిళనాడు, కేరళను సందర్శించే బోర్డు సభ్యుల కమిటీలో శ్రీరామమూర్తి, కృష్ణమూర్తి వైద్యనాథన్, నరేష్‌కుమార్, శాంతారాం, సుచిత్ర ఎల్లా ఉన్నారు. వీరు ఆయా ప్రాంతాల్లోని మృతుల ఇళ్లను సందర్శించి కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి ఒక్కొక్కరికి రూ.25లక్షల చెక్కులను అందించనున్నారు. అదేవిధంగా ఈ కమిటీలు ప్రతి కుటుంబంలో ఒకరికి ఒక కాంట్రాక్టు ఉద్యోగంతో పాటు టీటీడీ సంస్థల్లో ఉచిత విద్యను అందించడానికి సంబంధిత కుటుంబాల ఉద్యోగ, విద్య వివరాలను కూడా సేకరిస్తాయి. అంతే కాకుండా ఈ కమిటీ సభ్యులు తీవ్రంగా గాయపడిన భక్తులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కులను, పాక్షికంగా గాయపడిన వారికి రూ.2 లక్షల చెక్కులను కూడా పంపిణీ చేయనున్నారు.

చైతన్యరథం

## పోలవరం డయాఫ్రం వాల్ పనులు

# ఈ నెలలోనే ప్రారంభిస్తాం

- 2027 సెప్టెంబర్‌కు ప్రాజెక్ట్ పూర్తి
- సీఎం చంద్రబాబు నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు
- జలవనరుల మంత్రి నిమ్మల స్పష్టీకరణ
- ప్రాజెక్ట్‌ను సందర్శించిన పార్లమెంటరీ కమిటీ



పోలవరం(చైతన్యరథం): పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి అని కేంద్ర జలశక్తి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ఎంతో కీలకమని కమిటీ సభ్యులకు వివరించారు. రాజీవ్ ప్రతాప్ రూఢీ నేతృత్వంలోని 30 మంది పార్లమెంటరీ కమిటీసభ్యుల బృందం శనివారం పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించింది. ఈ సందర్భంగా రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ఆవశ్యకతను కమిటీ సభ్యులకు మంత్రి నిమ్మల వివరించారు. పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అని, గతంలో తమ ప్రభుత్వ హయాంలో 72 శాతం పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం నదుల అనుసంధానమని వివరించారు.

అనంతరం విలేకరులతో మంత్రి నిమ్మల మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదనిచెప్పారు.వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్‌ను 20ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 18 నెలలు కష్టపడి డయాఫ్రమ్ వాల్‌ను నిర్మిస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని నిమ్మల మండిపడ్డారు.

పోలవరంను విధ్వంసంచేసిన, నిర్వాసితులను నిర్లక్ష్యం చేసిన, డయాఫ్రమ్ వాల్‌ను ధ్వంసం చేసిన జగన్‌కు, వైసీపీకి పోలవరంపై మాట్లాడే అర్హత లేదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఈ నెలలో డయాఫ్రం వాల్ కాంక్రీట్ నిర్మాణ పనులు మొదలు పెడతాం అని తెలిపారు. 2027 సెప్టెంబర్ నాటికి పోలవరంను పూర్తిచేయాలని చంద్రబాబు నిర్దేశించిన లక్ష్యంమేరకు నిర్మాణ పనులు చేపడుతున్నామని వివరించారు. 2017లో పోలవరం నిర్వాసితులకు 800కోట్ల రూపాయల పరిహారం అందించిన చంద్రబాబే, మరలా ఇప్పుడు దాదాపు మరో 1000 కోట్ల రూపాయల పరిహారాన్ని, ఎటువంటి దళారీలు లేకుండా నేరుగా నిర్వాసితులకు పంపిణీ చేశారని చెప్పారు. గత వైసీపీ పాలనలో పోలవరం నిర్వాసితులకు ఒక్క రూపాయి పరిహారం కూడా అందలేదని, నిర్వాసితుల కాలనీల నిర్మాణము జరగలేదని, బిల్లుల చెల్లింపులు లేవని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంతో పాటు, నిర్వాసితులకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు.నిర్వాసితులకు దశలవారీగా పరిహారంఅందిస్తూ,వారికి పునరావాస కాలనీలనిర్మిస్తామని మంత్రి నిమ్మల తెలిపారు.

### పార్లమెంటరీ కమిటీకి ఘన స్వాగతం

అంతకుమందు ప్రాజెక్ట్ సైట్‌కి చేరుకున్న కేంద్ర జలశక్తి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, సభ్యులకు మంత్రి నిమ్మల రామానాయుడు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్పీ వెంకట ప్రతాప్ శివకిశోర్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ రాజీవ్ ప్రతాప్ రూడీతో పాటు కమిటీ సభ్యులు రాజ్యసభ సభ్యులు ఖిరు మహ్తో,ధర్మశీల గుప్తా, లోక్ సభ సభ్యులు రీ షేర్ సింగ్ ఘుబాయా, రోడ్మల్ నగర్, జోయంత బసుమతరీ, నారాయణ్ దాస్ అహిర్వార్, శ్రీమతి సంజ్ఞ జాతవ్, సాగర్ ఈశ్వర్ ఖండ్రే, విశాల్ (దాదా) ప్రకాష్బాపు పాటిల్, మోహితే-పాటిల్ ధైర్యషీల్ రాజ్‌సిన్హ్‌లను మంత్రి నిమ్మల రామానాయుడు, పుష్ప గుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించారు.







## రేనాటి వీరుడికి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘన నివాళి

అమరావతి (చైతన్యరథం): బ్రిటీషర్ల వెన్నులో వణుకు పుట్టించిన రేనాటి వీరుడు వడ్డెర ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు ఓబన్న జయంతిని టీడీపీ కేంద్ర కార్యాలయలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ.. ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి భారతావని స్వేచ్ఛకోసం ఓబన్న చేసిన పోరాటం శ్లాఘనీయమన్నారు. నిరంకుశ బానిస సంకెళ్ల నుండి విముక్తికోసం ఓబన్న చేసిన త్యాగం ఆదర్శనీయన్నారు. ఇటువంటి వీరులను ప్రపంచానికి తెలియజేసేందుకు కూటమి ప్రభుత్వం ఓబన్న జయంతిని అధికారిక కార్యక్రమంగా ప్రకటిస్తూ నిర్ణయం తీసు కోవడం హర్షణీయమన్నారు. నంద్యాల జిల్లా సంజామల మండలం నొస్సం గ్రామంలో పుట్టి ఉయ్యాల నరసింహా రెడ్డికి ఆప్తమిత్రుడిగా స్వేచ్ఛకోసం పోరాడి తెల్ల దొరలకు ముచ్చెమటలు పట్టించి చిన్నవయస్సులోనే అమరుడైన ఓబన్న నేటి యువతకు ఎంతో ఆదర్శనీయుడని వర్ల రామయ్య కొనియాడారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర, మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్, కార్పొరేషన్ చైర్మన్‌లు నీలాయపాలెం విజయ్ కుమార్, కోటేశ్వరరావు, గుమ్మడి గోపాలకృష్ణ, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, బండారు వంశీ, వడ్డెర సంఘ నేతలు, తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# గోకులాలతో పాడి పరిశ్రమకు మరింత ప్రోత్సాహం

## - మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి (చైతన్యరథం): గోకులాల నిర్మాణంతో పాడి పరిశ్రమకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని, తద్వారా రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధి చెంది, రైతులకు ఆర్థిక చేయూత లభిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గ పరిధిలోని గోవాడ గ్రామంలో శనివారం పర్యటించిన మంత్రి గొట్టిపాటి.. నిర్మాణం పూర్తి చేసుకున్న పలు గోకులాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన తరువాత పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే 12,500 గోకులాలను నిర్మించినట్లు మంత్రి వివరించారు. బాపట్ల జిల్లాలోనే రూ.14.76 కోట్లతో 683 గోకులాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఒక్కో గోకులాన్ని సుమారు రూ.2.30 లక్షలతో నిర్మిస్తున్నామని తెలిపారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు, తద్వారా రైతుల ఆర్థిక అభివృద్ధికి చేయూత నిస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం... ఇటువంటి అనేక పథకాల ద్వారా గ్రామ స్వరాజ్యానికి బాటలు వేస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కేవలం 260 గోకులాలను మాత్రమే నిర్మించిందని, గత పాలకుల నిర్లక్ష్యంతో పాడి పరిశ్రమ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. నిధులు దుర్వినియోగం తప్ప పాడి పరిశ్రమ అభివృద్ధికి గత వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు.

### స్థానిక సమస్యల పరిష్కారం...

బాపట్ల జిల్లాలో శనివారం గోకులాల ప్రారంభోత్సవంతో పాటు సీసీ రోడ్లు, డ్రైన్లు వంటి పలు అభివృద్ధి పనులు ప్రారంభించి... మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను స్థానికులు కలిసి పలు వినతులు అందజేశారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి.., ఆ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందన్నారు. కార్యక్రమంలో పలువురు నేతలతో పాటు అధికారులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బకాయిల విడుదలతో నిజమైన సంక్రాంతి

- చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం
- ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఒకేసారి రూ.6700 కోట్ల బకాయిల విడుద ల చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు లబ్ధిదారులకు నిజమైన సంక్రాంతి తెచ్చారని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి రూ.లక్షల కోట్ల పెండింగ్ బిల్లులు బకాయిలు పెట్టి పోయారని మండిపడ్డారు. ఒకవైపు అప్పులు, వడ్డీలు కడుతునే ఈ భారాన్ని తీర్చు తూ రావడం చంద్రబాబు తప్ప మరొకరికి అయితే సాధ్యమయ్యే పనికాదన్నారు. వైసీపీ పాలనలో పండగ రోజు కూడా పస్తులు పెడితే ఇప్పుడు పండగకు 2 రోజుల ముందే వేల కోట్ల బకాయిలు చెల్లించి ఆయా వర్గాల్లో సంక్రాంతి వెలుగులు నింపారని ధన్యవా దాలు తెలిపారు. ఉద్యోగులు, విద్యార్థులు, చిరువ్యాపారుల కళ్లల్లో ఆనందం నింపినందు కు వ్యక్తిగతంగా తనకు సంతృప్తి అనిపిస్తుందన్నారు. విద్యార్థులకు రూ.3 వేల కోట్లకు పైగా ఫీజులు ఎగ్గొట్టి పోయిన జగన్‌రెడ్డి ఆ పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తుంటే.. మంత్రి లోకేష్ విజ్ఞప్తి మేరకు ఆరున్నర లక్షల మంది పిల్లలకు మేలు చేసే రూ.788 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు ఆమోదం తెలపడం హర్ష ణీయమన్నారు. చిన్న కాంట్రాక్టర్లు రూ.10 లక్షల లోపు పెండింగ్ ఉన్న 26 వేల మందికి రూ.500 కోట్ల బిల్లులు చెల్లించాలన్న చంద్రబాబు నిర్ణయం ఆయన మంచి మనసుకు నిదర్శనం. టీడీఎస్ రూ.265 కోట్లు, పోలీసుల సరెండర్ లీవ్ బకాయిలు రూ.241 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.500 కోట్లు, ఆరోగ్యశ్రీకి రూ.500 కోట్లు, అమరావతి కౌలు రైతు బకాయిలకు రూ.241 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. దీని ద్వారా కూటమి ప్రభుత్వం కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా ముందుకు తీసుకువెళ్లడానికి అవకాశం లభిస్తుందన్నారు. అలానే ఆరోగ్య శ్రీ బకాయిలు కూడా చెల్లించడం ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించారన్నారు. నెట్‌వర్క్ ఆస్పత్రుల సమస్యలను కూడా సానుకూలంగా పరిశీలిస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జగన్ పోతూ పోతూ రూ.10.50 లక్షల కోట్ల అప్పులు నెత్తిన పెట్టి పోయినా ఒకవైపు సంక్షేమాన్ని రెట్టింపు చేసి అందించడం, మరోవైపు వేల కోట్లు పెండింగ్ బకాయిలు చెల్లించడం చంద్రబాబుకు మాత్రమే సాధ్యమని తెలిపారు.

# ఇది రైతు పక్షపాత ప్రభుత్వం

- వారి మేలు కోసం నిబద్ధతతో పనిచేస్తున్నాం
- గోకులం ప్రారంభ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్
- సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి



నిడదవోలు(చైతన్యరథం): రైతు పక్షపాతిగా, రైతులకు మంచి చేయాలని లక్ష్యంతో వారి మేలుకోరి కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం విజ్జేశ్వరం గ్రామంలో రూ.1.85 లక్షలతో నిర్మించిన మినీ గోకులాన్ని శనివారం మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పీ ప్రశాంతితో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో గోమాతకు పూజలు నిర్వహించి, పొలంలో వరి నాట్లను స్వయంగా నాటి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం ఎడ్లబండిపై గ్రామంలోకి విచ్చేసి సంక్రాంతి వేడుకల్లో పాలుపంచుకున్నారు. మహిళలు, చిన్నారులు వేసిన ముగ్గులను, హరిదాసు సంకీర్తనను ఆసక్తిగా తిలకించి, భోగి మంటలను వెలిగించి ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం స్థానిక కనకదుర్గమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 12,500 మినీ గోకులాలను నిర్మించటం ద్వారా పశు సంపద అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అదే క్రమంలో తూర్పుగోదావరి జిల్లాలో 680 మినీ గోకులాల నిర్మాణం కోసం రూ.15 కోట్ల 59 లక్షలతో చేపట్టిన పనుల్లో ఇప్పటి వరకు రూ.6 కోట్ల 18 లక్షల వ్యయంతో 304 షెడ్ల నిర్మాణం పూర్తి చేసామన్నారు. పాడి రైతులకు ఎంతో అవసరం అయ్యే గోకులాలను గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కేవలం 268 మాత్రమే నిర్మిస్తే, ఎన్డీయే కూటమి ప్రభుత్వం కేవలం ఆరు నెలల్లోనే 12,500 నిర్మించి పాడి రైతులకు అండగా నిలిచిందని, ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.

నిడదవోలు నియోజకవర్గంలో 128 గోకులాలు మంజూరు కాగా ఇప్పటివరకు కోటి 13 లక్షల రూపాయలతో 54 గోకులాలు పూర్తయ్యాయన్నారు. పశు సంపదను పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ 90 శాతం సబ్సిడీతో రుణాలు అందిస్తోందన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన ధాన్యం కొనుగోలు సొమ్ము రూ.1600 కోట్లను కూటమి ప్రభుత్వం చెల్లించి రైతులకు అండగా నిలిచిందన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో రైతులకు ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు ఆర్థిక సహాయంగా కేంద్రం నుంచి రూ.10 వేలు, రాష్ట్రం నుంచి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని త్వరలో అందిస్తామని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని కూడా త్వరలోనే అమలు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ రహదారులకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా వ్యాప్తంగా 34 కి.మీ. మేర 660 సీసీ రోడ్ల నిర్మాణ పనులను రూ.65 కోట్ల 62 లక్షలతో చేపట్టిందన్నారు. వాటిలో ఇప్పటి వరకు 75 కి.మీ. మేర 424 సీసీ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేశామని మంత్రి తెలిపారు. గ్రామంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మన సంప్రదాయ పండుగలను భవిష్యత్తు తరాలకు అందించటానికి చొరవ చూపాలని, ఇటువంటి వేడుకల్ని నిర్వహించి నందుకు నిర్వాహకులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా సంక్రాంతి ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలు మద్దంశెట్టి వరలక్ష్మి, తిర్నాతి నాగమణి, దొడ్డిపట్ల భవాని, దేవరపల్లి హేమ సుందరికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణి సుస్మిత, డ్వామా పీడీ ఏ నాగ మహేశ్వర రావు, గ్రామ సర్పంచ్ తిక్కా శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులను దగా చేసింది జగన్‌రెడ్డే

- నేడు నీతులు చెబుతూ రేషనలైజేషన్‌పై మొసలికన్నీరు
- అందుకే ఓటు అనే ఆయుధంతో రాజకీయ సమాధి
- జననేత చంద్రబాబు పాలనలో రాష్ట్రానికి వెలుగులు
- ఆరునెలల్లోనే రెండున్నర లక్షల కోట్ల పెట్టుబడులు
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి

అమరావతి(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలే కాకుండా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు సైతం తీవ్రంగా నష్టపోయారని ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి నరహర ప్రసాద్ తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల హక్కులు కాలరాస్తూ... రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ జగన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాలు వ్యవస్థలను సర్వనాశనం చేశాయని ధ్వజమెత్తారు. వాటిని చక్కదిద్దడానికే కూటమి ప్రభుత్వం సచివాలయ ఉద్యోగుల హేతుబద్ధీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. హేతు బద్ధీకరణపై సచివాలయ ఉద్యోగులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో వారి సమస్యల పై మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలను కొండారెడ్డి విలేఖరులతో వివరించారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల రెండేళ్ల ప్రొబేషన్ కాలంలో రూ.15 వేల జీతం నిర్ణయించారు. కానీ, రెండేళ్లు దాటిన తర్వాత కూడా జగన్‌రెడ్డి వారి జీతాలు పెంచకుండా మరో తొమ్మిది నెలలు వారితో వెట్టి చాకిరి చేయించు కున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల శాఖలో మొత్తం 22 విభాగాలు ఉంటే వారిలో ఒక్కరికి కూడా ప్రమోషన్ కల్పించలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేళ్లకు ఒకసారి పీఆర్సీ, ఐఆర్‌లు అందించాలి. ఉద్యోగుల వేతనాలను ఆయా సంవత్సరాల రేట్లకు అనుగుణంగా సవరించి చెల్లించాలి. కానీ సచివాలయ ఉద్యోగులను వాటి నుంచి మినహాయించి జగన్‌రెడ్డి నేడు మొసలి కన్నీరు కారుస్తున్నాడు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు అధిక పని భారం కల్పించి వారిని అనేక మానసిక ఒత్తిళ్లకు గురయ్యేలా వ్యవహరించారని దుయ్య బట్టారు. ఇలా అన్ని విధాలుగా నిలువునా మోసం చేసిన ఆర్థిక ఉగ్రవాది జగన్‌రెడ్డికి రాష్ట్రంలో దాదాపు 15వేల గ్రామ, వార్డు సచివాలయాలలోపనిచేస్తున్న లక్షా 35వేల మంది ఉద్యోగులు, వారి కుటుంబాలు 2024 ఎన్నికలలో ఓటు అనే ఆయుధం తో రాజకీయ సమాధి చేశారని అన్నారు. పదో తరగతి తప్పిన ఆయన పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఎంఫిల్, పీహెచ్‌డీ వంటి వివిధ ఉన్నత విద్య కోర్సుల్లో పట్టభద్రు లైన సచివాలయ ఉద్యోగులను మోసం చేస్తే కలిగేపరిణామాలు ఎలా ఉంటాయో ఆ ఎన్నికలే నిదర్శనమని పేర్కొన్నారు. జీవితంలో జగన్‌రెడ్డిని క్షమించే పరిస్థితు ల్లో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు లేరని తెలిపారు. జగన్‌రెడ్డి పాలనతో చీకట్లు కమ్మిన ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్య మంత్రి చంద్రబాబు పాలన వెలుగులు నింపుతోంది. ఆరు నెలలు తిరక్కుండానే రాష్ట్రానికి రెండున్నర లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చారు. యువత కలలకు రెక్కలు తొడుగుతాం అన్న హామీని అక్షరాల నెరవేరుస్తున్నారు. ప్రధానితో చంద్రబాబు నిర్వహించిన విశాఖ సభ టీడీపీ ప్రభుత్వ పనితనానికి ఒక ఉదాహరణ. యువనేత లోకేష్‌బాబు కృషితో రాష్ట్రంలో వైసీపీ రౌడీ మూకల అల్లర్లు అదుపులోకి వచ్చాయి. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం కనిపించడంతో పెట్టుబడిదారులు రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకొస్తున్నా రు. యువత భవిష్యత్‌కు అహర్నిశలు శ్రమి స్తున్న జననేత చంద్రబాబు, యువనేత లోకేష్ గత ప్రభుత్వంలో నెలకొన్న అస్తవ్యస్త విధానాలను సరిచేస్తూ రాష్ట్రాన్ని గాడిన పెట్టే పనిలో నిమగ్నమై ఉన్నారు. రాష్ట్ర భవిష్యత్తు స్వర్ణమయమై స్వర్ణ ఆంధ్రప్రదేశ్ కాబోతోందని ఆశా భావం వ్యక్తం చేశారు.

# డోలీ మోతలకు స్వస్తి పలుకుతూ... పక్కా రహదారుల నిర్మాణం



కురుపాం (చైతన్యరథం): నియోజకవర్గంలో డోలీ మోతలకు స్వస్తి పలకాలన్న లక్ష్యంతోనే గిరి శిఖర గ్రామాలకు పక్కా రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. మండలం లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆమె శుక్రవారం ప్రారంభించారు. పేడేసు పంచాయతీ లంజి గ్రామం నుంచి గూనకల్లు గ్రామం వరకు బీటీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సిమెంటు రహదారులను, గోశాలల షెడ్లను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల కన్వీనర్ ఉదయశేఖరపాత్రుడు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**

మండలంలోని శివ్వాంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ.3 లక్షలతో నిర్మించిన రహదారిని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శుక్రవారం ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం నిధులతో పెద్దూరు, మరుపెంట, శివ్వాం, తోటపల్లితో పాటు పలు పంచాయతీల్లో సుమారు రూ.25 లక్షల నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు. అనంతరం పలువురు రైతులు నిర్మించిన గోశాలలను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ప్రతినిధులు ఎం.పురుషోత్తంనాయుడు, ఎం.తవిటి నాయుడు, అంబటి రాంబాబు, పి.పాపినాయుడు, డి.ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న భూములను కాపాడిన ఈవో త్రినాథరావు



సింహాచలం (చైతన్యరథం): న్యాయ వివాదంలో ఉన్న సుమారు రూ.50కోట్లు విలువ చేసే భూమిని సింహాచలం దేవస్థానం అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి ఈవో త్రినాథరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పాత గోశాల కూడలి సమీపంలోని బాలాజీనగర్ వద్ద వేపగుంట గ్రామ రెవెన్యూ పరిధి సర్వే సంఖ్య 181లో 3.40ఎకరాల మామిడి తోట ఉన్న భూమి దేవస్థానానికి ఉంది. ఆ భూమి తమదంటూ చల్లా వసంత, తదితరులు 2010లో రాష్ట్ర హైకోర్టును రిట్ పిటిషన్ ద్వారా ఆశ్రయించారు. దీనిపై న్యాయస్థానం తాజాగా దేవాదాయశాఖ చట్టం సెక్షన్ 83ప్రకారం ట్రైబ్యునల్లో వివాదాన్ని తేల్చుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సింహాచలం దేవస్థానం ప్రత్యేక న్యాయవాది ఎన్వీఎస్ వర్మ హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి సెక్షన్ 83ప్రకారం పిటిషన్ దారులకు నోటీసులు పంపించారు. ఆ నోటీసుకు పిటిషన్ దారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో చర్యలకు సిద్ధపడ్డారు. ఆ క్రమంలో శనివారం భూమి చుట్టూ కంచె ఏర్పాటు చేసి స్వాధీనం చేసుకున్నారు. ఆ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది ప్రసాద్ వర్మను ఈవో త్రినాథరావు అభినందించారు. కార్యక్రమంలో ఈఈ బి.రాంబాబు, డీఈఈ డీవీఎస్ రామరాజు, లీగల్ విభాగం ఏఈవో వీబీవీ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న మంత్రి సంధ్యారాణి



విజయనగరం (చైతన్యరథం): సాలూరులో మెప్మా, హెూం ట్రయాంగిల్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన సర్వీస్ ప్రొవైడర్స్ నమోదు కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక స్వావలంబన, సామాజిక సాధికారత సాధించాలని ఆమె కోరారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ముందస్తు అవకాశాలు కల్పిస్తున్నామని ఆమె ప్రకటించారు. ప్రతి మహిళ విజేతగా నిలవాలనేది ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. అనంతరం మంత్రి సంధ్యారాణి మహిళలతో కలిసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏగుల దాడిలో గాయపడిన వ్యక్తికి పరిహారం



పాతపట్నం (చైతన్యరథం): కొత్తూరు మండలం కడుము గ్రామంలో 2023 మే 8న జరిగిన ఏనుగుల దాడిలో గాయపడిన అదే గ్రామానికి చెందిన కిల్లారి రాములుకు అటవీశాఖ ద్వారా మంజూరైన రూ.75 వేలు నష్టపరిహారాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శుక్రవారం బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ పట్ట అమ్మన్నాయుడు, ఎల్.ఈశ్వరరావు, ఎఫ్ఎస్వోలు యశస్వి, కె.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో కొనసాగుతున్న చలి తీవ్రత

చింతపల్లి (చైతన్యరథం): మన్యంలో చలి తీవ్రత కొనసాగుతోంది. అరకులోయలో 8.2, అనంతగిరిలో 9.5, చింతపల్లి 10.2, డుంబ్రిగుడలో 9.2, జి.మాడుగుల 9, గూడెంకొత్తవీధి 9.8, హుకుంపేట 10.5, కొయ్యూరు 13.1లో డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు.



# టీడీపీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్న కోళ్ల బాలాజీ

**● ఆన్‌లైన్‌లో రూ.1 లక్ష నగదు చెల్లింపు**



శృంగవరపుకోట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ రూ.1 లక్ష చెల్లించి తీసుకున్నారు. ఆన్‌లైన్‌లో ద్వారా నగదు చెల్లించిన ఆయన... సభ్యత్వాన్ని డిజిటల్ రూపంలో అందుకున్నారు. కోళ్ల అప్పలనాయుడు కుమారుడిగా రాజీకీయాల్లోకి రంగప్రవేశం చేసిన రాంప్రసాద్ 1996 నుంచి 2001 వరకు ఎల్.కోట మండల జెడ్పిటీసీగా, 2006 నుంచి 2011 వరకు ఎల్.కోట మండల ఎంపీపీగా సేవలందిచారు. అనంతరం 2020 నుంచి ఇప్పటి వరకు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యవర్గంలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా క్రియాశీలకంగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ “తెలుగుదేశంపార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని, తమ కుటుంబం ఎప్పుడు తెలుగుదేశం పార్టీకి కట్టుబడి ఉంటుందని తెలిపారు. 1982లో తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగిన కుటుంబాలలో తమ కుటుంబం కూడా ఒకటని గుర్తుచేశారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన టీడీపీలో సభ్యత్వం తీసుకోవడం గర్వంగా ఉందన్నారు. పరిపాలనదక్షత, భవిష్యత్ విజన్ ఉన్న ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో, యువతకు మార్గదర్శి, పోరాట పటిమతో ముచ్చెమటలు పట్టించే నాయకులు, కార్యకర్తల సంక్షేమం నిధి ఏర్పాటు చేసి, మా యువ తరానికి స్ఫూర్తి, జాతీయ టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో ప్రజల కోసం పని చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

# అందరి కళ్ళల్లో సంతోషమే లక్ష్యం : విజయ్ చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): పండగ సందర్భంగా అందరి కళ్ళల్లో సంతోషం చూడాలనిదే లక్ష్యమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పార్వతీపురం పురపాలక సంఘం కార్యాలయం వద్ద ఉద్యోగులు సిబ్బందికి ఎమ్మెల్యే వస్త్రాలు, పంపిణీ, చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఉద్యోగులు సంక్షేమం కోసం ప్రభుత్వ ప్రత్యేకత ఉందిని అన్నారు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు ఉద్యోగులు సిబ్బంది కార్మికులు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ గౌరీశ్వరి, టీడీపీ నాయకులు బార్నాల సీతారాం, గుండ్రెడ్డి రవి, కోలామధు, డాక్టర్ భానుప్రసాద్ సిరిపురపుబాష, గణేష్ పాల్గొన్నారు

# కైలాసగిరిపై ప్రణవ్‌గోపాల్ ఆకస్మిక తనిఖీలు



విశాఖపట్నం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో పర్యాటకంపై ప్రధానంగా దృష్టిసారించడం జరిగిందని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి ప్రణవ్‌గోపాల్ తెలిపారు. శనివారం కైలాసగిరిపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్కడ నిర్వహిస్తున్న స్టాల్స్‌ను పరిశీలించారు. నిర్దేశించిన ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు చేపడితే ఊరుకునేది లేదన్నారు. పర్యాటకుల నుంచి అధిక ధరలు వసూల్ చేస్తున్న బ్యాటరీ వాహనాల నిర్వాకులకు నోటీసులు అందించారు. కైలాసగిరిపై ఉన్న సందర్శకులు, పర్యాటకులతో మాట్లాడి అక్కడ కల్పించాల్సినా వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. నిత్యం తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్యం నిర్వహణపై పర్యాటకుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకున్న ప్రవణ్ గోపాల్ క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పారిశుద్ధ్య పనులు వేగంగా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. వీఎంఆర్‌డీఏ నిర్దేశించిన ధరల కంటే ఎక్కువగా వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొంత మంది చిన్నారులతో మాట్లాడి, వారినీ తన సొంత ఖర్చుతో సర్క్యులర్ రైలులో తీసుకెళ్లి వారితో కాసేపు సరదాగా గడిపారు. కైలాసగిరి ప్రాంతాన్ని భవిష్యత్తులో మరింత సుందరమైన ప్రదేశంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాడిరైతులకు పెద్దపీట : ముప్పిడి



కొవ్వూరు (చైతన్యరథం): పాడిరైతులకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని ప్రక్కిలంక, పెద్దేవంలో సల్లె పండగ, పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా శనివారం గోకులం షెడ్లను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంబించారు. గత వైకాపా హాయంలో వ్యవసాయం, పాడి రంగాలను పట్టించుకోలేదన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు నామన పరమేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొప్పాక కోట్నీసు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**యూరియా కోసం బారులు తీరిన రైతులు**

యూరియా కోసం రైతులు బారులు తీరారు. మండలంలోని పెద్దేవం సొసైటీ వద్దకు శనివారం సాయంత్రం యూరియా బస్తాల లారీ రావడంతో రైతులంతా అక్కడకు చేరి బారులు తీరారు. సొసైటీ పరిధిలోని రైతులకు మాత్రమే ఇవ్వాలని, ఆధార్ కార్డుపై కాకుండా సాగుచేసే భూమి ఆధారంగా ఇవ్వాలన్నారు. కొంతమంది నిల్వ చేసి బస్తా రూ.350 విక్రయిస్తున్నారని పలువురు రైతులు ఆరోపణలు చేశారు. వేగేశ్వరపురం 1, 2 ఆర్ఎస్ కెలకు రెండు లారీల యూరియా వచ్చింది. మలకపల్లి, పెద్దేవం సొసైటీలకు 50మెట్రిక్ టన్నులు, వేగేశ్వరపురం ఆర్ఎస్కోలకు 41టన్నుల యూరియా వచ్చిందని, యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడనవసరం లేదని ఏవో రుచిత తెలిపారు.

## ప్రారంభమైన సర్ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు

- **పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే సత్యానందరావు**



కొత్తపేట (చైతన్యరథం): సంక్రాంతి పండగ కంటే ముందుగా సంక్రాంతిని తలపించేలా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురంలో ఏర్పాటు చేసిన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూజా కార్యక్రమంలో పాల్గొని పోటీలను ప్రారంభించారు. అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మధూర్ జెండా ఊపి స్విమ్మింగ్ పోటీలను ప్రారంభించారు. అలాగే జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే సత్యానందరావు, ఆర్డీఓ శ్రీకర్, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణలు శాంతి కపోతాలను గాలిలోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆత్రేయపురం కెనాల్ జనసంద్రంగా మారింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న రోషన్ కుమార్



జంగారెడ్డిగూడెంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను శనివారం వేడుకగా నిర్వహించారు. పట్టణంలోని సూర్య కాలేజీలో విద్యార్థులతో బోగిమంటలు, రంగ వల్లులు వేసి వేడుకలు జరుపుకున్నరు. ఈ వేడుకలను స్థానిక చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ప్రారంభించి సంతోషంగా గడిపారు. ఈ సంక్రాంతి సంబరాలు ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తు తరాల వారికి మన సాంప్రదాయాలు, కట్టుబాటులు, పండుగలు గుర్తుఉండేలా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన రంగవల్లులను పరిశీలించి ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి వారికి బహుమతులను అందజేశారు.

# పల్లెల్లో ముందే వచ్చిన సంక్రాంతి

- **ప్రత్యేక సంబరాల్లో పాల్గొన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



ఏలూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పల్లెల్లో సంక్రాంతి పండుగ ముందే వచ్చిందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. భీమడోలు మండలం గుండుగొలనులో రూ.25 లక్షలు, భీమడోలులో రూ.90 లక్షలు నరేగా నిధులతో చేపట్టిన సిమెంటు రహదారులు, వడ్డిగూడెంలో రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్డును ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ శనివారం ప్రారంభించారు. అనంతరం భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో జరిగిన సంక్రాంతి సంబరాల వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తరువాత మానస ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సౌజన్యంతో ఆంధ్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా, ఎమ్మెల్యే ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పద్మశ్రీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వీరాంజనేయులుతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్దే ధ్యేయంగా పెద్ద ఎత్తున పథకాల అమలు చేస్తుందని, దీనిలో భాగంగా గోకులం పథకంలో భాగంగా పశువుల షెడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని పూర్తిగా విస్మరించడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టగానే రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించారని ఎంపీ పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని రహదారులు సిమెంట్ రోడ్లుగా నూతన శోభను సంతరించుకుంటూ ఉన్నాయని ఎంపీ తెలిపారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచని ఆర్ అండ్‌బి రహదారుల అభివృద్ధి కూడా రూ.97 కోట్లతో వేగవంతంగా జరుగుతుందన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తుందని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ప్రసంగించారు. కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# లక్ష పిడకలతో భోగి మంటలు!

- **సంక్రాంతి వేళ  పూర్వికుల అచారాన్ని పాటిస్తున్న రాపాక గ్రామ అడపడుచులు**



సంక్రాంతి అనగానే గుర్తుచేది.. పల్లెటూరు తెలుగు లోగిల్లు.. సాంప్రదాయ దుస్తులతో ఆడపడుచులతో... కొత్త అల్లుళ్లతో మూడు రోజుల సందడి... బోగి మంటలు కోసం తెల్లవారుజామునే పెద్ద పెద్ద దుంగలతో ఏర్పాటు చేసే మంటలు... ఆ మంటల్లో కాచుకున్న నీటితో తల స్నానాలు చేయడం అనవాయితీ... రాను రాను సంక్రాంతి ముందుగా వచ్చే భోగి పండుగకు భోగి మంటలు వేసి అలవాటును మరిచిపోతున్నారు. అయితే ఓ గ్రామంలో పిడకల సంప్రదాయంతో బోగి మంటలను వేస్తూ తెలుగు సంప్రదాయాన్ని గుర్తు చేస్తున్నారు గ్రామ మహిళలు.. ఇంటి నుండి ఒక్క పిడక అయినా లేకుండా ఆ ఊరిలో బోగి మంటలు ఉండవు.

తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, రాపాక గ్రామంలో మహిళలు పిడకలతో బోగి మంటలకు శ్రీకారం చుడుతున్నారు. గ్రామ పూర్వికుల ఆచార సంప్రదాయం ప్రకారం ఇంటి నుండి కనీసం ఒక పిడకైనా ప్రతి ఏటా బోగి మంటకు సొంతంగా తయారు చేసుకుని వేయాలి. ప్రతి ఏటా బోగి సమయానికి గ్రామంలో ప్రతి ఒక్కరు 116 నుండి 1116 వరకు ప్రతి ఒక్కరు బోగి మంటల్లో పిడకలు వేయడం వారి సాంప్రదాయంగా మలుచుకున్నారు.



ఇలా గ్రామంలో అలవాటుగా మారిన ఈ సాంప్రదాయం కోసం వివాహం అయినా ఆడపడుచులు కూడా ఏప్రాంతంలో ఉన్నా సంక్రాంతి వచ్చే సమయంలో నెల ముందే ఈ గ్రామానికి కుటుంబ సమేతంగా చేరుకుంటారు. సంక్రాంతి నేలగంట పట్టినప్పటి నుండి వాళ్ళ ఇళ్లలో ఉన్నా గోవులకు పసుపు కుంకుమతో శుద్ధి చేసి ప్రత్యేక శ్రద్ధతో ఆవు మూత్రంను, పెడను సేకరించి పిడకలను తయారు చేస్తారు. అప్పటి నుండి తయారు చేసిన పిడకలను వాళ్లకు అనువుగా ఉన్నా చోట ఎండబెట్టి దండలుగా తయారు చేస్తారు. అయితే గ్రామంలో ప్రతి ఇంటి నుండి బోగి సమయంలో మంటల్లో కనీసం ఒక్క పిడక అయినా ఇంటి నుండి వేయడం సంప్రదాయంగా ఉన్నా ఈ గ్రామంలో లక్ష్మి అనే మహిళా గత పదకొండేళ్లుగా లక్ష పిడకలతో బోగి మంటకు సిద్దమయ్యారు. ప్రతి ఏటా నెల గంట పెట్టినప్పుడు నుండి పెడను సేకరించి నెల రోజుల వ్యవధిలో లక్ష పిడకలను తయారు చేసి బోగి మంటల్లో సాంప్రదాయ దుస్తులుతో మంటలను వేసానని ఆమె తెలిపారు. ప్రతి ఏటా వేసే లక్ష పిడకలు బదులు ఈఏడాది మాత్రం లక్ష నూట పదహారు వరకు పిడకలను బోగి మంటకు సిద్ధం చేశామని, ఈ మహోత్తర కార్యక్రమ వల్ల పాడి పంటలు, అభివృద్ధి చెందుతాయని, లక్ష పిడకలు వేయడంతో లక్ష్మి కాంతులతో లక్కు కోసం ప్రతి సంక్రాంతికి ఎదురు చూస్తున్నానంటూ రామలక్ష్మి అనే మహిళా చెబుతున్నారు. మరో వైపు ఇతర రాష్ట్రాల నుండి ఈ గ్రామంలో సంక్రాంతికు ఈ బోగి రోజున వేసే పిడకల సాంప్రదాయంలో పెద్ద ఎత్తున పాల్గొని తాము కూడా బోగి మంటల్లో పిడకలు వేయడం చాలా సంతోషంగా ఉందని స్థానికులుచెబుతున్నారు.

# సమిష్టిగా ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి కృషి చేస్తాం

●పరిటాలలో ఎన్టీఆర్ జిల్లా స్థాయి పల్లె పండుగ కార్యక్రమం మినీ గోకులం షెడ్లు, సిసి రోడ్ల ప్రారంభోత్సవం

●మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లాలోని ఏడుగురు ఎమ్మెల్యేలతో పాటు ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి జిల్లాను ప్రగతి పథంలో వుంచేందుకు కృషి చేస్తానని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా స్థాయి పల్లె పండుగ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపి కేశినేని శివనాథ్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మసీద్ బజార్‌లో నిర్మించిన సీసీ రోడ్డుతో పాటు, రెండు మినీ గోకులం షెడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... గతేడాది ఆగస్టు 23న అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించడం జరిగిందన్నారు. సంక్రాంతి ముందు రోజు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్రంలోని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకు వెళు_న్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో త్వరలో పరిటాలలో రైల్వే స్టేషన్ రాబోతుందని అదేవిధంగా అతిపెద్ద లాజిస్టిక్ హబ్ కాబోతుందన్నారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 8 లైన్లుగాను, కొన్నిచోట్ల ఆరు లైన్లుగాను విస్తరించనున్నామన్నారు. నందిగామ నియోజకవర్గంలో వేదాద్రి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలు స్వయం ఉపాధి పథకాలలోనూ, స్వయం సహాయక గ్రూపులలోను చేరి చురుకుగా కార్యకలాపాలు నిర్వహించుకోవాలన్నారు. మహిళల కోసం త్వరలో 15 గ్రామాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ వెల్లడించారు.

ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎన్నో అరాచకాలు అక్రమ పాలన సాగిందని, ప్రస్తుత తమ ప్రభుత్వం ప్రజల ఆశల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తుందన్నారు. విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ప్రభుత్వానికి రెండు లక్షల కోట్ల రూపాయలు నిధులను కేటాయించడం జరిగిందని, దీంతో రాష్ట్రంలోని యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర ప్రభుత్వ సహకారంతో తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తుందన్నారు.

మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... గ్రామాలు సుభిక్షంగా ఉంటే దేశం సురక్షితంగా ఉంటుందన్నారు. పార్లమెంట్ సభ్యులు ప్రభుత్వ మీద ఆధారపడకుండా కేశినేని ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. సిఎస్ఆర్ ట్రస్టు ద్వారా జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శమైన పార్లమెంటుగా తీర్చిదిద్దడంలో కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ జీవితాల్లో కోటి వెలుగులు తీసుకురావాలని భావితరాలకు ఉజ్వల భవిష్యత్తును కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంక్రాంతి పండుగను రెండు రోజులు ముందుగానే తీసుకొచ్చారన్నారు. మూడు నెలల కాలంలో అన్ని గ్రామాలలో సిమెంట్ రోడ్లు, పరిటాల గ్రామంలోని ఐదు రోడ్లు 20 లక్షల వ్యయంతో నిర్మించుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి సందు కూడా సిమెంటు రోడ్లలతో పూర్తి చేస్తామన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన, శుద్ధిచేసిన త్రాగు నీటిని అన్ని గ్రామాలకు సరపరా చేస్తామన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు జాతీయ ఉపాధి హామీ పథకంలో 4,500 కోట్లు మొదటి విడతగా మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామాలు బాగుంటేనే పట్టణాలు బాగుంటాయని, తద్వారా రాష్ట్రం దేశం బాగుంటుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.

# గోకులాల నిర్మాణంతో చిన్న, సన్నకార రైతులకు ప్రయోజనం

● మైలవరం నియోజకవర్గంలో 137 గోకులాలకు రూ.2.87 కోట్లు మంజూరు

● ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు



మైలవరం (చైతన్యరథం): నియోజకవర్గంలో 137 గోకులాల నిర్మాణానికి కాను రూ.2.87 కోట్లు మంజూరు చేసినట్లు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. మైలవరం మండలం జంగాలపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నూతనంగా నిర్మాణం పూర్తయిన గోకులాన్నీ శాసనసభ్యులు కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు. పాడి రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం మిని గోకులం షెడ్లను మంజూరు చేస్తోందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ప్రభుత్వం రాయితీపై గోకులం షెడ్లను నిర్మిస్తోందన్నారు. మినీ గోకులం షెడ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత మైలవరం టైమ్స్ దినపత్రిక 2025 క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ అక్కుల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

# పాడిపరిశ్రమ బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

గన్నవరం (చైతన్యరథం): పాడిపరిశ్రమల బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మినీగోకులాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో శనివారం బాపులపాడు మండలం అంపాపురం గ్రామంలో నిర్మించిన మూడు షెడ్లను, ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలో నిర్మించిన ఒక షెడ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 -19 మధ్య కాలంలో తెలుదేశం ప్రభుత్వం మినీ గోకులాలను ప్రారంభించిందని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టిపెట్టి... మినీ గోకులాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందన్నారు. పశు పోషకులకు 90 శాతం, జీవాలు, కోళ్ల పెంపకందారులకు 70 శాతం రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించారు. దింతో పాడి పరిశ్రమకు మళ్ళీ జీవం వస్తుందని యార్లగడ్డ వెంకట్రావ్ వెల్లడించారు.

# రైతు సంతోషంగా ఉంటేనే దేశం బాగుంటుంది

● మినీ గోకులం షెడ్లను ప్రారంభించిన ప్రత్తిపాటి పుల్లారావు



యడ్లపాడు(చైతన్యరథం): యడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామంలో రూ.2.30లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన మినీ గోకులం షెడ్లను మాజీమంత్రి ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల తొలి పండుగ సంక్రాంతి అని, అటువంటి పండుగ వేళ అన్నదాతల లోగిళ్లు కళకళలాడాలనే సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం బాగుంటుందని... ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా, పుట్టిన ఊరిని, కన్నతల్లిని, అన్నంపెట్టే అన్నదాతను ఎప్పటికీ మరువకూడదని పుల్లారావు తెలిపారు. గోకులం షెడ్లను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని, అప్పుడే ప్రభుత్వ ఆలోచనలు సఫలీకృతం అవుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో, టీడీపీ నాయకులు కామినేని సాయిబాబు, పావులూరి శ్రీనివాసరావు, పావులూరి పిచ్చయ్య టీడీపీ నాయకులు, కార్యకర్తలు తడితలూరున్నారు.

# మినీ గోకులం పథకంతో పాడి రైతులకు ప్రయోజనం

●షెడ్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): రాష్ట్రంలో రైతాంగ అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని... మినీ గోకులం పథకంతో పాడి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ రూరల్ మండలం లింగవరం, నందివాడ మండలం చిన లింగాల గ్రామాల్లో మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న మినీ గోకులం షెడ్డులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం స్థానిక రైతులతో కలిసి గోకులం షెడ్డులో ఎమ్మెల్యే రాము ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా లింగవరం, చిన్న లింగాల గ్రామస్తులు ఎమ్మెల్యే రాముకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రాకతో రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంతో గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి, కేంద్ర ప్రభుత్వం సహకారంతో గత ఐదేళ్లుగా స్తంభించిన అభివృద్ధి పనులు రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ప్రారంభం కావడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. గుడివాడ మండలంలో 51, నందివాడ మండలంలో 15 మొత్తం రూ.1.50 కోట్లతో 66 గోకులం షెడ్డులు మంజూరు కాగా.... వాటిలో 99% పైగా గోకులం షెడ్డుల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, అత్యధిక నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయని ఎమ్మెల్యే రాము వెల్లడించారు. లక్షలాది రూపాయలతో నిర్మించి మినీ గోకులం షెడ్డుల నిర్మాణానికి రైతులు కేవలం 10% భాగస్వామ్యం ఉంటే సరిపోతుందని, మిగిలిన 90% ప్రభుత్వమే భరిస్తుందని తెలియజేశారు. మినీ గోకులం పథకంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు ఉంటాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు.

# ఓబన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న శ్రీరాం రాజగోపాల్



పెనుగంచిప్రోలు గ్రామం వడ్డెరపల్లిలో వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్వతంత్ర సమరయోధుడు, తెల్లదొరల అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన ధీరోదాత్తుడు, తెలుగు ప్రజలు గర్వించదగిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అని అన్నారు.

చైతన్యరథం

తిరుపతి ఘటన బాధాకరం

# జ్యూడిషియల్ విచారణకు సీఎం ఆదేశించారు



- గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ముఖ్యంగా రెండు లక్షల 25 వేల మంది కడుపు నింపే
- అన్న క్యాంటీన్లను మూసేసి పేదల కడుపు కొట్టిన వైసీపీ
- పర్వత రెడ్డి వ్యాఖ్యలను పట్టించుకోను
- చంద్రశేఖర్ రెడ్డి ఆరోపణలను కొట్టిపారేసిన నారాయణ

నెల్లూరు, *(చైతన్యరథం) :* వర్షాకాలానికి ముందే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మున్సిపాలిటీల్లో డీసిల్టింగ్ పనులు చేపట్టామని పురపాలక శాఖామంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. దీని కోసం మున్సిపాలిటీలకు 50 కోట్ల రూపాయల నిధులు కేటాయించామన్నారు. నెల్లూరులో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. ఇష్టానుసారంగా నిధులు దారి మళ్లించడం వల్ల కేంద్రం నుండి రాష్ట్రానికి ,మున్సిపాలిటీలకు రావలసిన. 5300 కోట్ల రూపాయలు నిలిచిపోయాయన్నారు. రానున్న మూడేళ్లలో మున్సిపాలిటీల్లో 100శాతం సాలిడ్ వేస్ట్ ,లిక్విడ్ వేస్ట్, త్రాగునీరు, రహదారుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. వీటి కోసం డీపీఆర్లు తయారు చేస్తున్నామన్నారు. వాటిని కేంద్రానికి నివేదించి నిధులు తీసుకొస్తామన్నారు. అభివృద్ధే తమ బాటని మంత్రి అన్నారు. తానెప్పుడూ చెత్త రాజకీయాలు,నీచ రాజకీయాలు చేయలేదన్నారు. 2014 –19లో చేసిన అభివృద్ధి వల్లనే 2024లో 70 వేల మెజార్టీతో నెల్లూరు ప్రజలు తనను గెలిపించారు. సంతపేట మార్కెట్లో పాత బట్టల వ్యాపారం చేసుకునే వారికి షాప్‌లు గతంలో కేటాయించామన్నారు. 72 షాపుల్లో 50 షాపులు ఖాళీగా వున్నాయన్నారు. షాపులు దక్కిన వారు వ్యాపారం చేసుకోవాలన్నారు. లేకపోతే వారికి ఇచ్చిన షాపులను రద్దు చేసి అర్హులైన పేద వారికి ఇస్తామన్నారు. ఉయ్యాల కాలువలో వర్షాకాలంలో సిల్ట్ తొలగించామన్నారు, పూడుకుపోయిందని స్థానికులు చెప్పడంతో మళ్లీ తొలగింపు చేపడతామన్నారు.

# ఘనంగా బీద రవిచంద్ర జన్మదిన వేడుకలు



నెల్లూరు, *(చైతన్యరథం) :* టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ జన్మదిన వేడుకలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, మాగుంట లే అవుట్‌లోని బీద రవిచంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రవణయ్య,శ్రీ పతిబాబు ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయంలో, రాపూరు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో బీద కార్యాలయంలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమాలలో జిల్లా వ్యాప్తంగా టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంచి మనసున్న వ్యక్తి, తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న బీద రవిచంద్ర ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరుకున్నారు.

# మైనారిటీల అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యం

- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

ఒంగోలు, *(చైతన్యరథం) :* ఒంగోలు నగరంలో శనివారం జరిగిన ఇస్తిమా కార్యక్రమంలో మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యం అని పేర్కొన్నారు. గత టీడీపీ హయాంలో ఇమామ్‌లు, మౌజామ్‌లకు నెలనెలా వేతనాలిచ్చామని గుర్తు చేశారు. మసీదుల మరమ్మతులకు నిధులు ఇచ్చామన్నారు. హజ్ యాత్రకు వెళ్ళే వారికి ఆర్థిక సాయం చేశామని చెప్పారు. పేదింటి ముస్లిం ఆడబిడ్డ వివాహానికి దుల్హన్ పథకంతో చంద్రబాబు పెద్దన్నలా సాయం చేశారన్నారు. ఎం.ఏ షరీఫ్‌కు శాసనమండలి చైర్మన్ ఇచ్చి గౌరవించామన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని మంత్రి డోలా చెప్పారు.



# ఆదర్శ పట్టణంగా వింజమూరు

- మినీ గోకులాలతో పాడి రైతులకు మేలు
- సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలి



వింజమూరు, *(చైతన్యరథం) :* పట్టణంలోని నడుమూరులో యాల్లాల మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా నిర్మించుకున్న గోకులాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శనివారం ప్రారంభించారు. ముందుగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రిబ్బన్ కత్తిరించి మినీ గోకులాన్ని ప్రారంభించారు. గోవును లోపలికి ప్రవేశింప చేసి పూజ నిర్వహించారు. అనంతరం గోమాతకు మేతను అందించారు. అదే ప్రాంతంలో ఏర్పాటు చేసిన ముందస్తు భోగి మంటను ఎమ్మెల్యే సురేష్ సాంప్రదాయబద్ధంగా పురోహితులు శంకర్ స్వామి మంత్రోచ్ఛారణల నడుమ వెలిగించి పారంభించారు. మహిళలు గొబ్బెమ్మ పాటలు పాడుతూ భోగి మంట చుట్టూ నృత్యాలు చేశారు. చిన్నారులకు భోగి పండ్లను పోసి ఆశీర్వదించారు.

# పాడి రైతుల సంక్షేమం కోసం కృషి

- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



గిద్దలూరు, *(చైతన్యరథం) :* పాడి రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. రాచర్ల మండలం, గౌతవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ గోకులాలను శనివారం ఉదయం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి గ్రామ నాయకులు కార్యకర్తలు, పూలమాల, శాలువాలు వేసి మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. మొదటగా శిలాఫలకాలను ప్రారంభించిన అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభోత్సవాలు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేసి వారి సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో పాడి రైతులకు ప్రోత్సాహకంగా మినీ గోకులాలు మంజూరు చేశామని, పశు సంవర్ధక శాఖ అధికారులు, ఉపాధి హామీ అధికారులు సమన్వయంతో మంజూరైన మినీ గోకులాలను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మినీ గోకులాల వల్ల పాడి పశువులు, ఎండ, వాన, వడదెబ్బకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటాయన్నారు. పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు కృషి చేయాలన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్డీఏ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని ప్రతి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ గత పాలనలో జరిగిన తప్పిదాలను సరి చేసుకుంటూ ముందుకు వెళుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి మంచి చేయటమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల ఎంపీపీ షేక్ ఖాసీం బీ, స్థానిక సర్పంచ్ లక్ష్మిదేవి, ఎంపీటీసీ యెలం రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, పార్లమెంట్ నాయకులు గోపిరెడ్డి జీవన్ రెడ్డి, ఎంపీడీఓ సూర వెంకటరామిరెడ్డి, అగ్రికల్చర్ ఏడీ బాలాజీ నాయక్, మండల ఏపీవో మోషే, పశుసంవర్ధక శాఖ అధికారులు, మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ వస్తా... నిర్వహణ తీరును పరిశీలిస్తా


- దర్శి టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, (చైతన్యరథం) : మెప్మా, హెూం ట్రయాంగిల్ సంయుక్త ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవైడర్స్ నమోదు, ఫేస్ – 1 మీటింగ్ దర్శి పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ దర్శి ప్రాంతంలో కూడా మెప్మా ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం ప్రత్యేకంగా అభినందిస్తున్నాన న్నారు. అధికారులు కూడా చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. తాము కూడా ఇక్కడ గతంలో జాబ్ మేళాను నిర్వహించి సాఫ్ట్వేర్ కంపెనీలలో కొంత మందికి ఉపాధి కల్పించ గలిగామన్నారు. అయితే చదువు లేకుండా ఇళ్ళ దగ్గర ఉండే మహిళలు యువకులు అవసరమైన ఉపాధి కోసం ఈ కార్య క్రమం ఉపయోగపడుతుందన్నారు. మెప్మా శిక్షణ తరగతులు ప్రారంభమ య్యాక మరోసారి తాను స్వయంగా శిక్షణా కేంద్రాలకు వచ్చి పరిశీలిస్తానని, ప్రభుత్వ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలని అన్నారు, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌బాబులను స్ఫూర్తిగా తీసుకొని ఇలాంటి కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# సోమశిల జలాలను తెస్తా

- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హామీ
- తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు



సర్వేపల్లి, *(చైతన్యరథం) :* వైసీపీ పాలనలో నిలిచిపోయిన అభివృద్ధిని కొనసాగించడంతో పాటు సోమశిల జలాలు తీసుకొస్తానని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నాయకత్వంలో నడవాలని పొదలకూరు మండలం అమ్మవారిపాళెం గ్రామస్తులు నిర్ణయించుకున్నారు. వైసీపీని వీడి అమ్మవారిపాళెం ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల నుంచి తెలుగుదేశం పార్టీలో 88కి పైగా కుటుంబాల వారు చేరారు. టీడీపీలోకి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆత్మీయ ఆహ్వానం పలికారు. అద్దంకి గిరి నాయుడు, కొమ్మి వెంకటేశ్వర్లు, కొమ్మి రమేష్ నాయుడు, విద్యాకమిటీ చైర్మన్ రావులపల్లి సురేష్ నాయుడు, సాగునీటి సంఘం చైర్మన్ వడ్లమూడి వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో బూడగల పెంచలయ్య, వెంకట నరసయ్య, రత్నం, వెంకట రమణయ్య, శ్రీనువాసులు, నరసింహులు, జయంత్, నాసిన హరీష్ గౌడ్, కర్ణాటి పెంచలయ్య, నారాయణ, పచ్చా బాబు,

# గోకులాలను సద్వినియోగం చేసుకోండి

**- రైతులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పిలుపు**

బనగానపల్లె, (చైతన్యరథం) బనగానపల్లె నియోజకవర్గం తిమ్మాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద రైతులను ఆదుకునేందుకు ఈ పథకాన్ని తీసుకువచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణకు అభినందనలు తెలిపారు. 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులందరికీ, గోకులం ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. అర్హత కలిగిన ప్రతి రైతుకి ఈ పథకం వర్తింప జేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రైతులందరూ గోకులం షెడ్లు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.



# సీకే దిన్నెలో గోకులం

**- ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి**



కమలాపురం, (చైతన్యరథం) : కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె మండలంలో ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి గోకులాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమయ్యారు. అనంతరం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి మాట్లాడుతూ జూన్ నెల వరకు వ్యవసాయ పనులు చేసుకోలేని వారు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం ఉపాధి నిధులను పక్కదారి పట్టించి పేదలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో అలాంటి పొరపాట్లు జరగవని హామీ ఇచ్చారు. పనిచేసిన వారికి సకాలంలో ఉపాధి హామీ నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# గోసంరక్షణ కేంద్రాలుగా మినీ గోకులాలు

**- పల్లె పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర, ఎంపీ పార్థసారథి, మాజీమంత్రి డాక్టర్ రఘునాథ్‌రెడ్డి**

కొత్తచెరువు, (చైతన్యరథం) : పశువులకు సంరక్షణ కేంద్రాలుగా మినీ గోకులాలు నిలుస్తాయని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువు మండలంలోని నాగిరెడ్డిపల్లి, కొత్త దేవరపల్లి, ఇండ్ల వెంకటపల్లిలో హిందూపురం ఎంపీ పార్థసారథిమాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే మినీ గోకులాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా కూటమి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 12,500 మినీ గోకుల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 300 మినీ గోకులాలు మంజూరయ్యాయనీ వెల్లడించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళులా కొనసాగిస్తూ ముందుకు పోతోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మినీ గోకులాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె



రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పూర్వ వైభవం వస్తోందని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 300 మినీ గోకులాలు మంజూరైన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం అందించే మినీ గోకులాలు పశువులకు రక్షణ కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ వీటిని సక్రమంగా ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ మండల కన్వీనర్లు శ్రీనివాసులు, రామకృష్ణ, విజయకుమార్, శాలెక్కగారి శ్రీనివాసులు, పుల్లప్ప, శ్రీరామ్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో చరిత్ర సృష్టించాం

**- ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు**



రాయదుర్గం. (చైతన్యరథం) : వైసీపీ ప్రజా వ్యతిరేక పాలన అంతమై కూటమి పాలన వచ్చాక రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఇసుమంత అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని చదం గొల్లలదొడ్డి గ్రామంలో ఉపాధిహామీ నిధులతో నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రహదారిని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019 తరువాత వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించిందని ఆరోపించారు. స్వార్థ రాజకీయాలతోనే జగన్ ప్రభుత్వాన్ని నడిపారు మినహా పేదల ఇబ్బందుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. 2024 వరకు కొనసాగిన దౌర్జన్య, దుష్ట పాలనకు 2024 ఎన్నికల్లో ప్రజలు ముగింపు పలికి ప్రజా ప్రభుత్వాన్ని ఆహ్వానించారన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆగిన ప్రగతి పనులపై దృష్టి పెట్టిందన్నారు. ఐదేళ్లలో మరచిన అభివృద్ధిని శరవేగంగా పట్టాలెక్కిస్తోందన్నారు. ఒకే రోజు రికార్డ్ స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా 16వేల పై చిలుకు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారన్నారు. ఉప ముఖ్యమంత్రి మంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో ఇది సాధ్యమైయ్యిందన్నారు. గ్రామాల్లో ప్రధానంగా సీసీ రోడ్డులు వేయటానికి అనుమతులు ఇప్పించడం, వెనువెంటనే పనులు ప్రారంభించడం జరిగింద న్నారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా రూ.16.41కోట్ల విలువైన 421 పనులు మంజూరు చేయగా ఇప్పటికే 80శాతం పూర్తి చేయడం సరికొత్త రికార్డని వివరించారు. సాంకేతిక కారణాలతో కొన్ని ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. వాటిని మరోసారి సమీక్షించి కొత్తగా ప్రారంభిస్తామన్నారు. సీసీ రోడ్ల ప్రారంభంతో ఆయా గ్రామాల్లో సంక్రాంతి పండగ సంతోషాన్ని ముందే తెచ్చామన్నారు. అభివృద్ధికి కేవలం ఇది తొలిమెట్టేనని రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి అభివృద్ధి బాటలు వేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు.

# రాజకీయాలకు అతీతంగా పేదలకు చేయూత

***నలుగురికి 9.70లక్షల చెక్కుల పంపిణీ - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వెల్లడి***



అనంతపురము, (చైతన్యరథం) : రాజకీయాలకతీతంగా సీఎం సహాయనిధి కింద పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం కూటమిదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నియోజకవర్గంలోని నలుగురు బాధితులకు సీఎం సహాయ నిధి కింద 9.70లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. రామగిరి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన అమరనాథ్ కు 4లక్షల 50వేలు, చెన్నేకొత్తపల్లి మండలం నామాల గ్రామానికి చెందిన మురళి ముత్యాలకు 2లక్షల 56వేలు, అనంతపురం రూరల్ మండల పరిధిలోని చియ్యేడుకు చెందిన గాజుల షాకీర్ కు 39వేల 752రూపాయలు, ఆకుతోటపల్లికి చెందిన గుగ్గుళ్ళ అశ్వినికి ఎల్.ఓ.సి కింద 2లక్షల 25వేల రూపాయల చెక్కులను అందజేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీకి చెందిన నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వైద్యం పరంగా అధికంగా ఖర్చులు పెట్టుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు.

# అందరికీ ఆదర్శం వడ్డే ఓబన్న జీవితం

**- రాష్ట్ర పండుగగా ఓబన్న జయంతి**

**- గుర్తించిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**- సీమ ప్రజాప్రతినిధులు వెల్లడి**

పుట్టపర్తి, (చైతన్యరథం) : వడ్డే ఓబన్న అదరికీ ఆదర్శనీయుడని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కొనియాడారు. పుట్టపర్తి కలెక్టరేట్లో వడ్డే ఓబన్న 218 వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డీఆర్ఓ పార్థసారథి, వడ్డెర సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పండుగలా నిర్వహిస్తోందని తెలిపారు. అందుకు కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భరతమాత ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధుడు



వడ్డే ఓబన్న ఆంగ్లేయులపై పోరాటం చేసిన యోధుడని అభివర్ణించారు. స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షుడుగా పనిచేశారని తెలిపారు. ఆంగ్లేయులు రైతులపై విధించిన శిస్తు రద్దు కోసం, ఆడపిల్లల రక్షణ కోసం వడ్డే ఓబన్న ప్రాణాలు లెక్కచేయకుండా పోరాటం చేశారని తెలిపారు.

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎస్టీల్లో చేర్చాలని తెలుగుదేశం ప్రభుత్వం సీఎం చంద్రబాబునాయుడు 2014లోనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం పంపిన విషయాన్ని గుర్తుచేశారు. వడ్డెర కులస్తులు టీడీపీకి అండగా నిలుస్తున్నారని వారికి ఎల్లప్పుడూ కృతజ్ఞుడిగా ఉండి సంపూర్ణ సహకారాలు అందిస్తామని తెలిపారన్నారు. పూర్తిగా తీసుకోవాలని మాజీమంత్రి పిలుపునిచ్చారు.

**కొత్తచెరువులో...**

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 218 జయంతి వేడుకలకు పుట్టపర్తికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి కొత్తచెరువు మండల కేంద్రంలో శనివారం వడ్డెర సంఘం నాయకులు పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలువురు వడ్డెరలు ఘనస్వాగతం పలికారు. టపాసులు పేల్చి వారికి అపూర్వ స్వాగతం పలికారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న విగ్రహానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు.

# భారత్‌లో చొరబడేందుకు బంగ్లా స్మగ్లర్ల యత్నం

## తిప్పికొట్టిన సరిహద్దు భద్రతా సిబ్బంది



మాల్డా (పశ్చిమబెంగాల్): బంగ్లాదేశ్‌కు చెందిన సాయుధ మూకల స్మగ్లింగ్ యత్నాలను భారత్ సైన్యం భగ్నం చేసింది. శనివారం తెల్లవారు జామున 2.10 గంటల సమయంలో దాదాపు 15-20 మంది సాయుధులు భారత్‌లోకి చొరబడే ప్రయత్నం చేశారు. పసిగట్టిన సరిహద్దు భద్రతా సిబ్బంది వారిని పలుమార్లు హెచ్చరించినా వినిపించుకోకుండా సరిహద్దు వైపు దూసుకొచ్చారు. జవాన్ల కళ్లు బైర్లు కమ్మేలా అత్యంత శక్తివంతమైన కాంతిని ప్రసరించే హై బీమ్ ఫ్లడ్‌లైట్లను వినియోగించారు. అంతలోనే జవాన్లపై మారణాయుధాలతో దాడికి దిగారు. తొలుత వారిని భయపెట్టేందుకు జవాన్లు రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. అయినా వెనక్కి తగ్గకపోవడంతో ఆత్మరక్షణ కోసం బీఎస్‌ఎఫ్ సిబ్బంది కూడా ప్రతిదాడి చేశారు. దీంతో వారంతా తోకముడుచుకొని తిరిగి బంగ్లాదేశ్‌వైపు పారిపోయారు. అనంతరం ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా.. 572 సీసాల ఔషధాలు, హైబీమ్ ఫాష్‌లైట్లు, ఆయుధాలు లభ్యమయ్యాయి. ఈ మేరకు బీఎస్‌ఎఫ్ ఉన్నతాధికారులు ప్రకటన విడుదల చేశారు. మరోవైపు ముర్షీదాబాద్, మాల్డా జిల్లాల పరిధిలోని బంగ్లాదేశ్ సరిహద్దు గుండా అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించేందుకు బంగ్లాదేశీయులు చేసిన ప్రయత్నాలను బీఎస్‌ఎఫ్ సిబ్బంది భగ్నం చేశారు. బంగ్లాదేశ్ నుంచి ఆక్రమంగా ప్రవేశించేందుకు అవకాశమున్నందున నందన్‌పూర్, పార్ణిపరా, హరినాథ్‌పూర్, చురియంత్‌పూర్ అవుట్‌పోస్టుల్లో భద్రతను బీఎస్‌ఎఫ్ మరింత కట్టుదిట్టం చేసింది.

# టన్నెల్ ప్రారంభించడానికి ఎదురుచూస్తున్నా..

## - జమ్ముకాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పోస్ట్‌కు ప్రధాని మోదీ స్పందన



ఢిల్లీ: జమ్మూకాశ్మీర్ లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో 'జడ్ మోడ్' టన్నెల్ నిర్మాణం పూర్తయింది. దీని ప్రయోజనాలను వివరిస్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పెట్టిన పోస్టుపై ప్రధాని నరేంద్ర మోదీస్పందించారు. టన్నెల్ నిర్మాణంపై హర్షం వ్యక్తం చేసిన ప్రధాని.. ప్రారంభోత్సవానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. టన్నెల్ ప్రారంభోత్సవానికి సోన్‌మార్గ్ వచ్చేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా, టన్నెల్ అందుబాటులోకి వస్తే పర్యాటకం, స్థానిక ఆర్థిక రంగాలకు కలిగే ప్రయోజనాలను చక్కగా వివరించారు. టన్నెల్ సంబంధిత ఫొటోలు, వీడియోలు ఎంతో బాగున్నాయి అంటూ ప్రధాని కితాబిచ్చారు. జమ్మూకాశ్మీర్లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో దాదాపు రూ.2,700 కోట్లతో 'జడ్ మోడ్ టన్నెల్ ప్రాజెక్టును చేపట్టారు. కొండచరియలు, మంచు కారణంగా రాకపోకలకు సమస్యగా మారడంతో.. 12 కిలోమీటర్ల రహదారిని సొరంగ మార్గంలో నిర్మించారు. ఇది సముద్రమట్టానికి 8,650 అడుగుల ఎత్తులో ఉంది. శ్రీనగర్- సోన్‌మార్గ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. ఈ టన్నెల్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలను జమ్ముకాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా 'ఎక్స్' (ట్విటర్) లో షేర్ చేశారు. సోన్‌మార్గ్ టన్నెల్ పర్యటకులకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. అంతేకాకుండా శ్రీనగర్ నుంచి కార్గిల్, లేహ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తుందంటూ ఈ ప్రాజెక్టు ప్రయోజనాలను వివరించారు. ఈ నెల 13న ఈ టన్నెల్ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ విచ్చేయనున్నారు.

# కూలిన రైల్వేస్టేషన్ పైకప్పు ▶



కన్నౌజ్: ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న భవనం పైకప్పు శనివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తూ కూలిపోయింది. దీంతో పలువురు కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. సమాచారమందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, సహాయ చర్యలు ప్రారంభించారు. శిథిలాల కింద కనీసం 20 మంది చిక్కుకుని ఉండొచ్చని ప్రాథమిక సమాచారం. పోలీసులు.. ఆరుగురిని కాపాడి ఆసుపత్రికి తరలించారు.

శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కన్నౌజ్ రైల్వే స్టేషన్లో ఆధునికీకరణ పనుల్లో భాగంగా పలు నిర్మాణాలు చేపట్టారు. ఈ క్రమంలోనే రెండో అంతస్తులో ఉన్న పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. భారీ శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులును ఆదేశించారు. క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన వైద్య సాయం అందించాలన్నారు.




ఢిల్లీ మద్యం పాలసీ..

# ప్రభుత్వానికి రూ.2026 కోట్ల నష్టం

## - వెల్లడించిన కాగ్ నివేదిక
## - జాతీయ మీడియా కథనాలు

ఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ పాలసీ కారణంగా ప్రభుత్వానికి రూ.2,026 కోట్ల నష్టం వాటిల్లినట్లుగా కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) రూపొందించిన నివేదిక లీకైనట్లు జాతీయ మీడియా కథనాలు ప్రచురించింది. ఢిల్లీ మద్యం పాలసీ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వం విఫలమైనట్లు కాగ్ పేర్కొంది. దీనిపై నిపుణుల కమిటీ సిఫార్సులను నాటి డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా నేతృత్వంలోని మంత్రుల బృందం విస్మరించిందని తెలిపింది. అంతేకాకుండా, ఈ పాలసీపై కీలక నిర్ణయాలు తీసుకునే క్రమంలో మంత్రిమండలి, లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం కూడా తీసుకోలేదని వెల్లడించింది. లైసెన్సుల జారీలో నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు పేర్కొంది. ఈ వ్యవహారంలో పలు ఫిర్యాదులు ఉన్నప్పటికీ వేలం వేసేందుకు అనుమతించినట్లు తెలిపింది. వేలంలో పాల్గొన్న సంస్థల ఆర్థిక స్థితిగతులపై ఎలాంటి పరిశీలనలు జరపలేదని.. నష్టాల్లో ఉన్న కంపెనీలకూ అవకాశం కల్పించినట్లు వెల్లడించింది. వారికి లైసెన్సులను కూడా పునరుద్ధరించినట్లు నివేదిక పేర్కొంది. కాగా.. ఢిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు సిసోడియా అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్ దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. ఈ కుంభకోణంలో భాగంగా సిసోడియా, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఇతర ఆప్ నేతలను అధికారులు అరెస్టు చేసి జైలుకు పంపించారు. వీరంతా కొంతకాలం క్రితం బెయిల్‌పై విడుదలయ్యారు. ఇదిలాఉండగా.. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవర్ 5న పోలింగ్ జరుగుతుండగా.. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలోనే కాగ్ నివేదికలో పేర్కొన్న అంశాలు చర్చనీయాంశంగా మారాయి.

# సరిహద్దుల్లో ఉద్రిక్తతలకు పాక్ కుటిల వ్యూహం

## - రక్షణ సామర్థ్యం అనూహ్యంగా పెంపు



న్యూఢిల్లీ: సరిహద్దుల్లో మళ్లీ ఉద్రిక్తతలకు దాయాది దేశం పాకిస్థాన్ కుట్రలు పన్నుతోంది. సమయం. దొరికినప్పుడల్లా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించడమే పనిగా పెట్టుకున్న పాక్..తాజాగా భారత్, పీవోకే (పాక్ ఆక్రమిత కశ్మీర్) సరిహద్దు నియంత్రణ రేఖ వెంబడి రక్షణ సామర్థ్యాన్ని అనూహ్యంగా పెంచుతోంది. కంచె వెంబడి పెద్ద సంఖ్యలో యాంటీ పర్సనల్ మైన్స్ ఏర్పాటు చేయడంతో పాటు స్పెషల్ సర్వీస్ గ్రూప్ కమాండోలు, మాక్ ఫైరింగ్ యూనిట్లను సిద్ధం చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం. నియంత్రణ రేఖ వెంబడి ఓ పక్క సైనిక బలగాలను బలోపేతం చేసుకుంటున్న పాకిస్థాన్.. స్థానిక ఉగ్రవాద సంస్థలను కూడా యాక్టివేట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో భారత సైనిక వాహనాలే లక్ష్యంగా జరిగిన దాడుల్లో హిజ్బుల్ ఉగ్రవాదుల ప్రమేయం ఉన్నట్లు భారత రక్షణ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మందుపాతరలు పెట్టి సైనిక వాహనాలను పేల్చేయడు, వారు అప్రమత్తమయ్యేలోపే మాటువేసి వారిపై కాల్పులు జరపడం హిజ్బుల్ వ్యూహంలో భాగం. ఈ తరహా ఘటనలు జమ్ముకాశ్మీర్లో ఇటీవల కాలంలో ఎక్కువవుతున్నాయి. దీనిని బట్టి గత కొన్నాళ్లుగా స్తబ్దుగా ఉన్న హిజ్బుల్ ముజాహిదీన్ తన కార్యకలాపాలను మళ్ళీ ప్రారంభించినట్లు తెలుస్తోంది. దీని వెనక పాక్ హస్తం ఉందన్న విషయం బహిరంగరహస్యం. సైనిక బలంతో భారత్‌ను ఎదుర్కొనే సత్తాలేని పాకిస్థాన్.. దొంగదెబ్బ తీయాలని ప్రయత్నిస్తోంది. నేరుగా యుద్ధానికి దిగకుండా ఉగ్రవాదులను పావులుగా వాడుకుంటోంది. వారికి ఆశ్రయం కల్పిస్తూ మారణహోమాలకు పురిగొల్పుతోంది. ఒకవేళ భారత్ ఎదురు దాడికి దిగితే పాకిస్థాన్ పై దాడికి పాల్పడుతోందంటూ అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను దోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది. ఈ వ్యూహంలో భాగంగానే.. తెహ్రీక్ ఇ- తాలిబన్ పాకిస్థాన్, హిజ్బుల్, తదితర ఉగ్ర నాగులకు పాలుపోసి పెంచుతోంది. కాశ్మీర్‌లోయలో ఉండే స్థానిక ఉగ్రవాదులనే తమకు అనుకూలంగా మార్చుకుంటూ భారత్ పై దాడులకు సిద్ధం చేస్తోంది. నేరుగా సైన్యంతో భారత్ పై దాడి చేసినా, ఇతర ప్రాంతాల్లోని ఉగ్రవాదులకు ఆయా సంస్థలతో శిక్షణ ఇప్పించినా, దాడికి పురిగొల్పినా పాక్ దుర్బుద్ధి ప్రపంచానికి తెలిసిపోతుంది. అందుకే స్థానికంగా కాశ్మీర్ లోయలోని స్థానిక ఉగ్రవాదులనే పాక్ పావులుగా వాడుకుంటోంది. స్థానిక పరిస్థితులపై వారికి పూర్తి అవగాహన ఉండటంతో... దాడులు చేయడం సులువవుతోంది. ఇటీవల జరిగిన దాడులను పరిశీలిస్తే ఉగ్రవాదులు అత్యంత కఠినమైన, దట్టమైన అడవులను ఆసరాగా చేసుకుంటున్నారు. దాడులు చేసి సులువుగా తప్పించుకుంటున్నారు. మరోవైపు సరిహద్దు రేఖ వెంబడి మందుపాతరలను అమర్చడం కొత్తేం కాదు. అయితే, పాక్ దీనికోసం అత్యాధునిక టెక్నాలజీని వాడుతున్నట్లు రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. ఓ పక్క భారత్‌పై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే.. ఒకవేళ భారత్ నుంచి ప్రతిస్పందన ఎదురైతే.. తక్షణమే ఎదుర్కొనేందుకు వీలుగా పాకిస్థాన్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. భారత్ ఎప్పుడైనా విరుచుకుపడొచ్చనే ఉద్దేశంతో ముందస్తు చర్యల్లో భాగంగా నియంత్రణ రేఖవెంబడి యాంటీ పర్సనల్ మైన్స్ ఏర్పాటు చేస్తోంది. మాక్ ఫైరింగ్ యూనిట్లను సిద్ధం చేస్తోంది.

# నాతో భేటీ కోరుతున్న పుతిన్: ట్రంప్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తనతో భేటీ కావాలని కోరుకుంటున్నారని అమెరికా తదుపరి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. రిపబ్లికన్ గవర్నర్లతో భేటీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుతిన్‌తో సమావేశానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అయితే ఎప్పుడు అనే విషయం మాత్రం వెల్లడించలేదు. తాను అధికారంలోకి వచ్చిన అనంతరం రష్యా-ఉక్రెయిన్ల మధ్య జరుగుతున్న యుద్ధం వీలైనంత త్వరగా ముగిసేలా చర్యలు తీసుకుంటానని ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వీరిద్దరి మధ్య భేటీ జరగనుందన్న వార్త ప్రాధాన్యం సంతరించుకుంది.



### యుద్ధాన్ని విస్తరించొద్దని పుతిన్‌కు సూచన

రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై ఇప్పటికే ట్రంప్ పుతిన్‌తో ఫోన్లో మాట్లాడినట్లు పలు మీడియా వర్గాలు వెల్లడించాయి. యుద్ధాన్ని విస్తరించొద్దని పుతిన్‌కు ట్రంప్ సూచించినట్లు పేర్కొన్నాయి. ఈ విషయంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతోనూ ఫోన్లో మాట్లాడిన ట్రంప్.. యుద్ధం ముగించేందుకు సాయం చేస్తానంటూ భరోసానిచ్చారు. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో జెలెన్‌స్కీ మాట్లాడుతూ రష్యా దూకుడును అరికట్టడంలో ట్రంప్ నిర్ణయాత్మక పాత్ర పోషించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా.. రష్యా ఉక్రెయిన్‌పై దాడులను తీవ్రతరం చేస్తుండటం గమనార్హం.

### ట్రంప్ బాధ్యతలు చేపట్టాక చర్చలు: క్రెమ్లిన్

డొనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు భేటీ అవనున్నారని తరచూ వస్తున్న వార్తలపై రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ స్పందించింది. జనవరి 20న ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవం ఉన్నందున పుతిన్ ఇప్పట్లో ఆయనతో చర్చలు జరిపే అవకాశం లేదని అధికారులు పేర్కొన్నారు. ట్రంప్ అధ్యక్ష పదవిని చేపట్టిన అనంతరం ఆయనతో చర్చల్లో పాల్గొంటారని తెలిపారు. అయితే పుతిన్‌తో చర్చల కోసం అమెరికా ఇప్పటివరకు తమతో ఎలాంటి సంప్రదింపులు జరపలేదని అన్నారు.

# అగ్గిపాలైన మిలియన్ల డాలర్ల ఆస్తి



అమెరికాలోని లాస్‌ఏంజిల్స్ ప్రాంతంలో కార్చిచ్చు ఎన్నో ఇళ్లను బుగ్గి చేసింది. ఈ విలయం పసిఫిక్ పాలిసేడ్స్ ప్రాంతంలో అత్యంత ఖరీదైన భవనాన్ని శిథిలంగా మార్చింది. ఆ మాన్షన్ విలువ సుమారు 125 మిలియన్ డాలర్లు (రూ.1,077 కోట్లకు పైనే). ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

18 పడక గదుల ఈ విలాస భవనం లుమినార్ టెక్నాలజీస్ సీఈఓ ఆస్టిన్ రస్సెల్‌ది. దీనిని అద్దెకు ఇస్తే.. రూ.3కోట్లపైనే వస్తోంది. సక్సెషన్ అనే టీవీ సిరీస్‌లో ఈ ఇల్లు కనిపిస్తుంది. దాంతోనే ఇది అందరి దృష్టినీ ఆకర్షించింది. కానీ ఇప్పుడు అబ్బురపరిచే ఫర్నీచర్, సుందరమైన గార్డెన్స్ అన్నీ బూడిదగా మారిపోయాయి. అయితే ఈ ఇంటి గురించిన కథనాల్లో పూర్తిస్థాయి ధ్రువీకరణ లేదు.

ఈ కార్చిచ్చుతో సంపదలతో తులతూగిన లాస్ ఏంజిల్స్ నగరం నేడు మరుభూమిని తలపిస్తోంది. ఇక్కడ ఎగసిపడుతున్న పొగ, మంటలు అంతరిక్షంలోని ఉపగ్రహాలకు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎటుచూసినా పూర్తిగా కాలిపోయి బూడిదగా మారిన గృహాలు దర్శనమిస్తున్నాయి. మరోవైపు ధనవంతులు, హాలీవుడ్ స్టార్లు వదిలేసి వెళ్లిపోయిన ఇళ్లల్లో విలువైన వస్తువులను దొంగలు దోచుకుంటున్నారు. ఆస్తి నష్టం సుమారు 150 బిలియన్ డాలర్లకు పెరగొచ్చని ఆక్యూవెదర్ సంస్థ అంచనా వేసింది. అమెరికా బీమా రంగం కూడా ఈ కార్చిచ్చు దెబ్బకు కుదేలయ్యే పరిస్థితి నెలకొంది. జేపీ మోర్గాన్, మార్నింగ్ స్టార్ అంచనాల ప్రకారం 20 బిలియన్ డాలర్ల వరకు బీమా సంస్థలకు నష్టం రావచ్చని పేర్కొంది. కాలిఫోర్నియాలోని అతిపెద్ద బీమా సంస్థ స్టేట్ ఫామ్ కొన్ని నెలల కిందటే పాలిసాడ్స్‌లోని కొన్ని ప్రాంతాల్లోని ఇళ్లకు కార్చిచ్చు ముప్పు ఉందని గ్రహించి పాలసీలు ఇవ్వడం మానేసింది.

# కాలిపోతున్న భూమి!

ప్రకృతికి విరుద్ధమైన మానవ కార్యకలాపాలవల్ల భూమి వేడెక్కిపోతూనే ఉంది. 1850లో భూ ఉష్ణోగ్రతను నమోదుచేయడం మొదలైనప్పటి నుంచీ అత్యుష్ణ సంవత్సరంగా "2023" రికార్డు సృష్టించగా, వెంటనే 2024 ఆ రికార్డును బద్దలుకొట్టింది. ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంవో) శుక్రవారం ఈమేరకు ఓ నివేదిక విడుదల చేసింది. అసలు గడచిన పదేళ్లు భూమిపై గత 1,25,000 ఏళ్లలోనే అత్యుష్ణ సంవత్సరాలని ఐరోపా, బ్రిటన్, జపాన్ దేశాల వాతావరణ సంస్థలు నిర్ధారించాయి. బొగ్గు, చమురు ఆధారిత పారిశ్రామిక విప్లవం వచ్చినప్పటి నుంచి భూ ఉష్ణోగ్రత పెరుగుతూ వస్తోంది. ఈ పెరుగుదల 15 సెల్సియస్ డిగ్రీలకు (2.7 ఫారెన్హీట్) మించకుండా చూడాలని 2015లో పారిస్ వాతావరణ సభ తీర్మానించింది. కానీ, ఈ ఏడాది భూఉష్ణోగ్రత ఆ పరిమితిని మించి 1.6 సెల్సియస్ డిగ్రీలకు పెరిగిందని ఐరోపా కమిషన్‌కు చెందిన కొపెర్నికస్ వాతావరణ విభాగం తెలిపింది. జపాన్ ఈ పెరుగుదలను 1.57 డిగ్రీలుగా, బ్రిటన్ 1.53 డిగ్రీలుగా లెక్కగట్టాయి. వాతావరణ మార్పుల వల్ల వరదలు, తుపానులు, అనావృష్టి



తలెత్తి గతేడాది ప్రపంచవ్యాప్తంగా 14,000 కోట్ల డాలర్ల నష్టం జరిగింది.

శిలాజ ఇంధనాలైన బొగ్గు, చమురు, సహజ వాయువులను మండించడం వల్లనే వాతావరణంలో కర్బనం పెరిగి ఉష్ణోగ్రతను పెంచుతోంది. పారిశ్రామిక విప్లవం నుంచి సంపన్న ఐరోపా, అమెరికా ఖండ దేశాలు శిలాజ ఇంధనాలను మండించడం ద్వారా ప్రపంచానికి 170 లక్షల కోట్ల డాలర్ల నష్టం కలిగించాయి. ఈ నష్టాలను అధిగమించడానికి వర్ధమాన దేశాలకు లక్షల కోట్ల డాలర్ల సహాయం చేయాల్సిన సంపన్న దేశాలు కేవలం 30,000 కోట్ల డాలర్లను అదీ 2035 కల్లా విదిలిస్తామని ప్రతిపాదించాయి. భూగోళం వేడెక్కటమనేది కఠోరమైన వాస్తవమని డబ్ల్యూఎంవో తాజా నివేదిక మరోసారి రుజువు చేస్తోందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యానించారు.

# మూడో మనిషి మెదడులో చిప్!



మానవ మెదడులో ఎలక్ట్రానిక్ చిప్‌ను అమర్చే ప్రయోగాలు వేగవంతంగా జరుగుతున్నాయి. తాజాగా మరో వ్యక్తికి చిప్‌ను అమర్చినట్లు న్యూరాలింక్ సీఈఓ ఎలాన్ మస్క్ ప్రకటించారు. దాంతో ఈ చిప్ అమర్చిన వారి సంఖ్య మూడుకు చేరింది. వారందరిలో మంచి పనితీరు కనిపిస్తోందని తెలిపారు. 2025లో 20-30 మందిలో వాటిని అమర్చేలా ముందుకువెళ్తున్నామని చెప్పారు. ఈ మేరకు అమెరికాలోని లాస్‌వెగాస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వెల్లడించారు. వెన్ను, మెదడు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి సహాయంగా ఉండేలా ఈ డివైజ్‌ను అభివృద్ధి చేస్తున్న విషయం తెలిసిందే.

### ఎలా పనిచేస్తుందంటే..

న్యూరాలింక్ బ్రెయిన్- కంప్యూటర్ ఇంటర్ఫేస్‌లో 8 మిల్లీమీటర్ల వ్యాసం కలిగిన ఎన్1 అనే చిప్ ఉంటుంది. దానికి సన్నటి ఎలక్ట్రోడ్లు ఉంటాయి. వెంట్రుకతో పోలిస్తే వాటి మందం 20వ వంతు మాత్రమే. పుర్రెలో చిన్న భాగాన్ని తొలగించి అక్కడ ఎన్1 సాధనాన్ని అమరుస్తారు. ఈ చిప్‌నకు ఉండే సన్నటి ఎలక్ట్రోడ్లను మెదడులోకి చొప్పిస్తారు. ఒక చిప్‌లో మూడువేలకు పైగా ఎలక్ట్రోడ్లు ఉంటాయి. వాటిని మెదడులోని ముఖ్యమైన భాగాలకు చేరువగా ప్రవేశపెడతారు. అవి సుతిమెత్తగా ఎటుపడితే అటు వంగేలా ఉంటాయి. ఎలక్ట్రోడ్లు.. మెదడులోని న్యూరాన్ల మధ్య ప్రసారమవుతున్న సందేశాలను గుర్తించి చిప్‌నకు పంపుతాయి. ఒక చిప్‌ని ఎలక్ట్రోడ్లు వెయ్యి న్యూరాన్ల చర్యలను పరిశీలిస్తాయి. మొత్తంమీద ఒక వ్యక్తిలోకి 10 చిప్‌లను ప్రవేశపెట్టొచ్చు. ఇన్‌స్టాల్ అయ్యాక ఈ బీసీఐ.. మెదడునుంచి విద్యుత్ సంకేతాలను పంపడం, అందుకోవడం, ప్రేరేపించడం వంటివి చేస్తుంది. వాటిని కంప్యూటర్లు విశ్లేషించగలిగే అల్గారిథమ్‌లుగా మారుస్తుంది.

# బ్లాక్ బాక్స్‌లు మూగవోయాయి

- జెజు విమాన ప్రమాద ఘటన



దక్షిణ కొరియా లో ఇటీవల ఘోర విమాన ప్రమాదం జరిగింది. దీనికి సంబంధించిన ఓ కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ప్రమాదం జరగడానికి నాలుగు నిమిషాల ముందే బ్లాక్ బాక్సులు మూగబోయాయని ద.కొరియా రవాణా మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది. "రక్షణగోడను ఢీకొట్టి ప్రమాదం జరగడానికి నాలుగు నిమిషాల ముందే విమానంలో ఉండే బ్లాక్ బాక్సుల్లో ఎలాంటి డేటా రికార్డు కాలేదని దర్యాప్తులో భాగంగా వెల్లడైంది. అసలు ఆ డేటా పోవడానికి గల కారణాల'ను విశ్లేషిస్తున్నారు" అని మంత్రిత్వశాఖ వెల్లడించింది. దర్యాప్తులో కీలకమైన ఈ సమాచారం కోల్పోవడంతో ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలుసుకోవడం కష్టంగా మారింది. ఇటీవల జెజు ఎయిర్ విమానం థాయ్‌లాండ్ నుంచి 175మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో దక్షిణ కొరియాలోని సియోల్‌కు 290 కిలోమీటర్ల దూరంలోని ముయాన్కు బయలుదేరింది. మరో అయిదు నిమిషాల్లో క్షేమంగా దిగుతామనుకుంటుండగా.. విమానం రన్వేపై జారుతూ.. నిప్పురవ్వలు రాజేస్తూ రక్షణగోడవైపు దూసుకెళ్లి, గోడను ఢీకొట్టి పేలిపోయింది. ఇద్దరు మినహా ఏ ఒక్కరూ ప్రాణాలతో బయటపడలేదు.

# వైడ్ బాల్ నిబంధనల్లో మార్పులు.. కదిలితే ఖతమే

- షాన్ పొలాక్



వైడ్ బాల్ నిబంధనల్లో మార్పులు చేయాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) భావిస్తుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. బ్యాటర్లకు ప్రయోజకరంగా ఉన్న ఈ నిబంధనల్లో మార్పులు చేసి బౌలర్లకూ బెనిఫిట్ దక్కేలా చేయాలనుకుంటోందని సౌతాఫ్రికా దిగ్గజ బౌలర్, ఐసీసీ క్రికెట్ కమిటీ మెంబర్ షాన్ పొలాక్ తెలిపాడు.

ప్రస్తుతం ఉన్న రూల్స్ కారణంగా బౌలర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అభిప్రాయపడ్డాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో బౌలర్ల లయను దెబ్బతీసేందుకు బ్యాటర్లు క్రీజులో కదులుతూ ఉంటారు. బంతి వేసే చివరి నిమిషంలో స్టాన్స్ మార్చుకోవడం.. ముందుకు రావడం.. పక్కకు జరగడం చేస్తూ వినూత్న షాట్స్ ఆడుతుంటారు. ఇలాంటి సమయాల్లో బౌలర్లు.. బంతిని స్టంప్స్‌కు దూరంగా వేస్తుంటారు.

బంతి వైడ్ మార్క్ బయటగా వెళ్తే.. బ్యాటర్ మూవ్‌మెంట్‌ను పరిగణలోకి తీసుకోకుండా వైడ్ ఇస్తారు. అయితే ఈ విషయంలో మార్పులు తీసుకురావడంపై ఐసీసీ ఫోకస్ పెట్టిందని షాన్ పొలాక్ తెలిపాడు. 'ఐసీసీ క్రికెట్ కమిటీ మెంబర్‌గా వైడ్ బాల్ నిబంధనలను మార్చే అంశంపై వర్క్ చేస్తున్నా. బ్యాటర్లతో పాటు బౌలర్లకూ ప్రయోజనం కలిగేలా రూల్స్‌ను మారుస్తాం.

ఇప్పుడున్న రూల్స్ చాలా కఠినంగా ఉన్నాయి. బౌలర్లకు నష్టం చేస్తున్నాయి. ఒకవేళ బ్యాటర్ చివరి నిమిషంలో క్రీజులో నుంచి బయటకు వెళ్తే బౌలర్ సరైన ప్రదేశంలో బంతిని వేయలేడు. రన్నప్ చేసే సమయంలోనే ఎక్కడ బంతిని వేయాలని నిర్ణయించుకుంటాడు. ఒకవేళ బ్యాటర్ కదిలినప్పుడు బంతి దూరంగా వెళ్తే.. అప్పుడు ఆ బ్యాటర్ ఎక్కడైతే ఉన్నాడో.. అక్కడి నుంచే బంతి దూరాన్ని పరిశీలనలోకి తీసుకోవాలి.

అప్పుడే వైడ్‌పై ఓ నిర్ణయానికి రావాలి. మేం చేయాలనుకుంటున్న మార్పు ఇదే. ఇది ప్రస్తుతం చర్చల దశలో ఉంది. బౌలర్లకు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని ఇలా ఆలోచన చేశాం.'అని షాన్ పొలాక్ చెప్పుకొచ్చాడు.

# న్యూజిలాండ్‌పై శ్రీలంక ఘన విజయం!

న్యూజిలాండ్ పర్యటనను శ్రీలంక విజయంతో ముగించింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అక్లాండ్ వేదికగా శనివారం జరిగిన ఆఖరి వన్డేలో శ్రీలంక 140 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ సిరీస్‌ను ఇప్పటికే 2–0తో కైవసం చేసుకున్న న్యూజిలాండ్.. ఆఖరి వన్డేలో మాత్రం దారుణంగా విఫలమైంది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 290 పరుగులు చేసింది. పాతుమ్ నిస్సంక(42 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 66), కుశాల్ మెండీస్(48 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 54), జనిత్ లియనగే(52 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీలతో రాణించారు.

న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ(4/55) నాలుగు వికెట్లు తీయగా.. మిచెల్ సాంట్నర్(2/55) రెండు వికెట్లు పడగొట్టాడు.నాథన్ స్మిత్, మైఖేల్ బ్రేస్‌వెల్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన న్యూజిలాండ్ 29.4 ఓవర్లలో 150 పరుగులకు ఆలౌటైంది. మార్క్ చాప్‌మన్(81 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 81)హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. శ్రీలంక



బౌలర్లలో అసిత ఫెర్నాండో, మహీష్ తీక్షణ, ఇషాన్ మలింగా మూడేసి వికెట్లు తీయగా.. జనిత్ లియనగే ఓ వికెట్ పడగొట్టాడు.

మూడు టీ20లు, మూడు వన్డేల కోసం న్యూజిలాండ్ పర్యటనకు వచ్చిన శ్రీలంక.. రెండు సిరీస్‌లను 1–2, 1–2 తేడాతో ఓటమిపాలైంది.

# కార్చిచ్చులో బూడిదైన 10 ఒలింపిక్ మెడల్స్!

- కన్నీరు పెట్టుకున్న మాజీ స్విమ్మర్

అమెరికా లాస్ ఏంజెలెస్‌లో చెలరేగిన కార్చిచ్చు అంతకంతకూ తీవ్రమవుతూ పెను నష్టాన్ని కలిగిస్తోంది. దీంతో వేలాదిమంది నిరాశ్రయులవుతున్నారు. ఈ కార్చిచ్చు వల్ల పలువురి సెలబ్రెటీలు, రాజకీయ నాయకుల ఇళ్లు బూడిదయ్యాయి. అయితే ఈ కార్చిచ్చు వల్ల అమెరికాకు చెందిన మాజీ స్విమ్మర్ గ్యారీ హాల్ జూనియర్ 10 ఒలింపిక్ పతకాలను పొగొట్టుకున్నాడు.

## 'నాకు టైమ్ లేకపోయింది'

"భయంకరమైన కార్చిచ్చు వల్ల పసిఫిక్ పాలిసాడ్స్‌లోని నా అద్దె ఇల్లు, పది ఒలింపిక్ పతకాలు, ఇంటిలోని సామగ్రి నాశనమైంది. నేను, నా పెంపుడు శునకం, కొన్ని వ్యక్తిగత సామగ్రితో మంటల నుంచి బయటపడ్డాం. మీరు చూసిన ఏ అపోకలిప్స్ సినిమా కంటే ఈ కార్చిచ్చు 1,000



రెట్లు దారుణంగా ఉంది. అగ్నిప్రమాదం తర్వాత నా ఒలింపిక్ పతకాలను తిరిగి పొందడానికి సమయం లేదు." అని మాజీ స్విమ్మర్ గ్యారీ హాల్ జూనియర్ తెలిపాడు.

## 'అవి లేకుండా జీవించలేను'

ఒలింపిక్ పతకాలు లేకుండా తాను జీవించలేనని ఆవేదన వ్యక్తం చేశాడు గ్యారీ హాల్ జూనియర్. "నా ఇంటిని కార్చిచ్చు చుట్టిముట్టిన సమయంలో నేను పతకాల గురించి ఆలోచించాను. కానీ అంత సమయం లేకపోయింది. అందుకే ఒలింపిక్ పతకాలన్నీ కాలిపోయాయి. అవి లేకుండా నేను బతకలేను. నా ఇల్లు కాలిపోయింది. కానీ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాల్సిన సమయం వచ్చింది. గందరగోళంలో కూడా నేను ప్రశాంతంగా ఉండగలగడం నా అదృష్టం. దీంతో వెంటనే ప్రాణాలు కాపాడుకోవడం కోసం నా కుక్కను, కొన్ని వస్తువులను తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయాను." అని గ్యారీ హాల్ జూనియర్ పేర్కొన్నాడు.

# బిగ్‌బాస్ హౌస్‌లోకి చాహల్ ?!

- విడాకుల వదంతుల నడుమ ఆ ఇద్దరితో ఎంట్రీ!

టీమ్‌ఇండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకోబోతున్నారన్న వార్తలు నెట్టింట ట్రెండ్ అవుతున్న తరుణంలో తాజాగా చాహల్ ఫోటో ఒకటి నెట్టింట ట్రెండ్ అవుతోంది. తన కో ప్లేయర్స్ శ్రేయర్ అయ్యర్, శంశాక్ సింగ్‌తో కలిసి బిగ్‌బాస్ 18 సెట్‌లో కనిపించారు. అయితే 'వీకెండ్ కా వార్ స్పెషల్'లో భాగంగా బిగ్‌బాస్ 18లో వీరు అడుగుపెట్టే అవకా శాలున్నాయని బుల్లితెర వర్గాల్లో టాక్ నడుస్తోంది. తనపై రూమర్స్ ఊపందు కున్న నేపథ్యంలో ఆయన బిగ్‌బాస్‌లో పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది.



కాగా, ఇటీవల విడాకుల వార్తలపై ధనశ్రీ, చాహల్ స్పందించారు. "కొన్ని రోజులుగా నేను, నా ఫ్యామిలీ ఎన్నో ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. అసలు నిజం ఎంటో తెలుసుకోకుండా అవాస్తవాలను రాస్తున్నారు. నాపై ద్వేషం కలిగేలా ట్రోల్స్ చేస్తున్నారు. ఇది నన్ను ఎంతగానో బాధిస్తోంది. నేను ఈ స్థాయికి రావటానికి ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్నాను. వాస్తవ పరిస్థితులను దృష్టిలోపెట్టుకొని విలువలతో ముందుకుసాగాలని అనుకుంటున్నాను. నిజం ఎప్పటికైనా సరే విజయం సాధిస్తుంది. దాన్ని సమర్థించుకోవాల్సిన అవసరం నాకు అస్సలు లేదు" అని ధనశ్రీ ఇటీవలే పోస్ట్ షేర్ చేసింది.

## 'నిజం కావొచ్చు, కాకపోవచ్చు'

"నా అభిమానులు లేకుండా నేను ఇంత సాధించేవాడిని కాదు. వారి పట్ల ఎల్లప్పుడూ గర్వంగానే ఉంటా. కానీ నా జర్నీ ఇంతటితో ముగియలేదు. నా దేశం, నా జట్టు కోసం ఇంకా మరెంతో సాధించాల్సి ఉంది. ఓ క్రీడాకారుడిగా, ఓ కుమారుడిగా, ఓ సోదరుడిగా, ఓ మిత్రుడిగా ఎంతో గర్వంగా ఉన్నాను. నా వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న ప్రచారం పట్ల అందరికీ కాస్త ఆత్రుతగా ఉంటుందని అర్థం చేసుకోగలను. అయితే సోషల్ మీడియాలో వస్తున్న ఆ వార్తలు నిజం కావచ్చు, కాకపోవచ్చు!" అని చాహల్ స్పందించాడు.

# క్రికెట్ అభిమానులకు బంపర్ లాటరీ

## మ్యాచ్ చూస్తుండగా సింగిల్ హ్యాండ్ క్యాచ్ - రాత్రికి రాత్రే కోటీశ్వరుడు!

మైదానంలో ఫీల్డర్లు కళ్లు చెదిరే క్యాచ్‌లు పట్టడం చూస్తుంటాం. అలాంటి క్యాచ్ పట్టినందుకు వారికి ప్రశంసలతో పాటు కొన్నిసార్లు నజరానా కూడా అందుతుంది. అయితే సౌతాఫ్రికా డొమెస్టిక్ లీగ్ సౌతాఫ్రికా టీ20లో మ్యాచ్ చూస్తున్న ఓ ప్రేక్షకుడు, స్టాండ్స్‌లోకి వచ్చిన బంతిని ఒంటి చేత్తో అద్భుతంగా క్యాచ్ పట్టుకున్నాడు. దీంతో అతడు లక్షధికారిగా మారిపోయాడు. ప్రేక్షకుడు క్యాచ్ పడితే లక్షాధికారిగా మారడం ఏంటి? అనుకుంటున్నారా?

సౌతాఫ్రికాలో జరుగుతున్న SA టీ20 లీగ్‌కు క్రికెట్ అభిమానుల్లో మంచి క్రేజ్ ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎంతోమంది స్టార్ క్రికెటర్లు ఈ లీగ్ లో దిగి సత్తాచాటుతుంటారు. అయితే సాధారణంగా ఏ లీగ్‌లో అయినా, మ్యాచ్‌లోనైనా ఆటగాళ్లతో పాటు క్రికెట్‌కు సంబంధించిన వాళ్లు మాత్రమే నజరానా అందుకుంటారు. అలానే మ్యాచుల్లో అద్భుతమైన క్యాచ్‌లు పట్టినందుకు ప్లేయర్స్ నగదు బహుమతి అందుకుంటారు.

కానీ, తాజాగా SA టీ20 లీగ్‌లో స్టాండ్స్‌లోకి దూసుకువచ్చిన బంతిని అక్కడే కూర్చొని ఉన్న ప్రేక్షకుడు సింగిల్ హ్యాండ్‌తో అందుకున్నాడు.



దీంతో అతడి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇక్కడే ఓ సర్‌ప్రైజ్. క్యాచ్ అందుకున్న ప్రేక్షకుడికి లీగ్ నిర్వాహకులు క్యాష్ ప్రైజ్ కూడా అనౌన్స్ చేసి అతడి సంతోషాన్ని రెట్టింపు చేశారు. ఈ సూపర్ క్యాచ్‌కు సదరు ప్రేక్షకుడు ఏకంగా 2 మిలియన్ ర్యాండ్ (భారత కరెన్సీలో రూ.90 లక్షలు) దక్కించుకున్నాడు.

లీగ్‌లో భాగంగా రీసెంట్‌గా డర్బన్ సూపర్ జెయింట్స్–ప్రిటోరియా క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో డర్బన్ జట్టు ఆటగాడు కేన్ విలియమ్సన్ 17.3 వ ఓవర్‌లో బంతిని పుల్ షాట్ ఆడగా, అది స్టాండ్స్‌లోకి దూసుకెళ్లింది. బంతి గాల్లో ఉండగానే స్టేడియంలో కూర్చున్న ఓ ప్రేక్షకుడు తన సీటు నుంచి లేచి కళ్లుచెదిరే రీతిలో క్యాచ్ అందుకున్నాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## ప్రేక్షకులకు ప్రైజ్‌మనీ

SA టీ20లో క్రికెటర్లకు మాత్రమే కాకుండా ప్రేక్షకులకు కూడా ప్రైజ్ మనీ ఇస్తుంటారు. 'క్యాచ్ ఏ మిలియన్' పేరిట దీన్ని నిర్వహిస్తుంటారు. 18ఏళ్లు పైబడిన ప్రేక్షకులు 'వన్ హ్యాండెడ్ క్యాచ్' పడితే ఒక మిలియన్ ర్యాండ్ (రూ.45 లక్షలు) ప్రైజ్‌మనీ అందుతుంది. అదే ఆ ప్రేక్షకుడు స్పాన్సర్ క్లైంట్ అయితే ప్రైజ్‌మనీ రెట్టింపు అవుతుంది. ఇలా విధంగా SA టీ20 లీగ్ మ్యాచ్ చూసేందుకు వెళ్లిన ఆ ప్రేక్షకుడు, లక్షాధికారిగా తిరిగి వెళ్లాడు.

చైతన్యరథం

# విశాల్.. త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నా

'మదగజ రాజ' ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు నటి వరలక్ష్మి శరత్‌కుమార్. విశాల్ ఆరోగ్యం గురించి విలేకరి ప్రశ్నించగా ఆమె స్పందించారు. అభిమానుల ఆశీస్సులు ఆయనకు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు.




"విశాల్ ఆరోగ్య పరిస్థితి గురించి వస్తోన్న వార్తలు చూశాను. ఆయన వైరల్ ఫీవర్‌తో ఇబ్బందిపడుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని.. మంచి ఆరోగ్యంతో ప్రేక్షకుల ముందుకు రావాలని కోరుకుంటున్నా" అని చెప్పారు. 'మదగజ రాజ' తన రెండో చిత్రమన్నారు. షూటింగ్ సమయంలో దర్శకుడు సుందర్ తనకెంతో సపోర్ట్ చేశారని చెప్పారు. "ఇది నాకు రెండో చిత్రం. షూట్ సమయంలో ఎంతో సరదాగా గడిపాను. వర్క్ విషయంలో దర్శకుడు నాకెంతో సాయంచేశారు. యాక్టింగుకు సంబంధించిన ఎన్నో విషయాలు నేర్పించారు. విశాల్ కూడా ఈ సినిమా కోసం ఆ రోజుల్లో ఎంతో కష్టపడ్డారు. ఇందులో ఆయన 8 ప్యాక్ బాడీతో కనిపిస్తారు. ఇదొక పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ప్రేక్షకులు తప్పకుండా దీనిని ఆదరిస్తారని నమ్ముతున్నా" అన్నారు.

అనంతరం పెళ్లి తర్వాత తన జీవితంపై మాట్లాడారు. "వివాహం తర్వాత జీవితం బాగుంది. నికోలయ్ సచ్‌దేవ్ ఎంతో మంచి వ్యక్తి. అలాంటి వ్యక్తిని భర్తగా పొందినందుకు సంతోషంగా ఉన్నా. ఫ్యామిలీ లైఫ్‌నకు అతడు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటారు. కుటుంబసభ్యులతో నాకంటే ఎక్కువగా తనే కాంటాక్ట్ ఉంటాడు. మా అమ్మ వాళ్ళు కూడా అన్ని విషయాలను నాకంటే ముందు తనకే చెబుతారు. అంతలా అతను మా కుటుంబానికి దగ్గరయ్యాడు" అని చెప్పారు.

విశాల్ హీరోగా సుందర్ సి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మదగజరాజ'. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ కథానాయికలుగా నటించారు. దాదాపు 12 ఏళ్ల క్రితమే పూర్తైన సినిమా అనివార్య కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషనల్ ఈవెంట్‌లో ఆయన పాల్గొన్నారు. ఆయన వణుకుతూ కనిపించడం అంతటా తీవ్ర చర్చకు దారితీసింది. విశాల్ వైరల్ ఫీవర్‌తో ఇబ్బందిపడుతున్నారని ఆయన టీమ్ వెల్లడించింది.

# ఆ ఇద్దరిమధ్యా అదే తేడా..



ఈ సంక్రాంతికి 'ఫతేహ్'తో ప్రేక్షకులను పలకరించారు నటుడు సోనూసూద్. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో బాలీవుడ్ అగ్ర కథానాయకులతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్లతో గతంలో తాను నటించిన సినిమాలను గుర్తుచేసుకున్నారు.

"వారిద్దరితో కలిసి పనిచేయడం నాకెంతో సంతోషాన్నిచ్చే విషయం. ముఖ్యంగా షారుక్‌తో చేయడం ఎప్పటికీ మర్చిపోలేను. మేమిద్దరం కలిసి ఎన్నోసార్లు విదేశాలకు వెళ్లాం. షారుక్ సరదాగా ఉంటారు. ఇండస్ట్రీలో సల్మాన్తో కూడా నాకు మంచి అనుబంధం ఉంది. ఆయన కొందరితోనే ఫ్రెండ్లీగా ఉంటారు. కానీ, తను ఎవరినైనా ఇష్టపడితే మాత్రం వారిపై అమితమైన ప్రేమను చూపిస్తారు. షారుక్ మాత్రం అందరితో అన్ని విషయాలు పంచుకుంటారు. ప్రతిదాన్ని చర్చిస్తారు. తనకు నచ్చిన విషయాన్ని మనతో కచ్చితంగా పంచుకుంటారు. వీరిద్దరి మధ్య ఉన్న వ్యత్యాసమిదే. ఇక వీరి మధ్య ఉన్న కామన్ పాయింట్ ఏంటంటే.. ఇద్దరూ అంత పెద్ద స్టార్ హీరోలు అయినప్పటికీ సాధారణ వ్యక్తుల్లా ఉంటారు. అందరికీ సపోర్ట్ చేస్తుంటారు" అని చెప్పారు. ఈ ఇద్దరి హీరోలతో సోనూసూద్ నటించిన విషయం తెలిసిందే. సల్మాన్ ఖాన్ హీరోగా.. వచ్చిన దబాంగ్‌లో సోనూ ప్రతినాయకుడిగా నటించారు. 2010లో విడుదలైన ఈ చిత్రం విజయాన్ని సాధించింది. షారుక్‌తో కలిసి 2014లో 'హ్యాపీ న్యూ ఇయర్'లో చేశారు. అందులో బాద్‌షాకు ఫ్రెండ్‌గా సోనూ మెప్పించారు.

# హర్టయితే.. సారీ!

తెలంగాణ ప్రజలకు నిర్మాత దిల్ రాజు క్షమాపణలు చెప్పారు. 'సంక్రాంతికి వస్తున్నాం' ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారిన నేపథ్యంలో తాజాగా క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ సంస్కృతిని హేళన చేయడం తన ఉద్దేశం కాదని, ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని కోరారు. "నిజామాబాద్ పట్టణంలో 'సంక్రాంతికి వస్తున్నాం' ఈవెంట్ చేశాం. మన దగ్గర సినిమా ఈవెంట్స్ పెద్దగా జరగవు. అప్పట్లో 'ఫిదా' సక్సెస్ మీట్ పెట్టాను. నిజామాబాద్ వాసిగా ఈ ప్రాంతంతో నాకున్న అనుబంధం అలాంటిది. మన సంస్కృతిలో ఉండే దావత్ గురించి, మటన్, తెల్ల కల్లు గురించి మాట్లాడాను. ఆ మాటల్లో తెలంగాణ వాళ్లను అవమానించానని, అవహేళన చేశానని కొంతమంది మిత్రులు కామెంట్లు చేసి, సోషల్మీడియాలో పెట్టారని తెలిసింది. 'తెలంగాణ దావత్ నేను మిస్సవుతున్నాను. సంక్రాంతికి వస్తున్న ఈ రెండు సినిమాలు విడుదలయ్యాక దావత్ చేసుకోవాలని ఉంది' అని చెప్పటం నా ఉద్దేశం. అదే విషయాన్ని ఈవెంట్ చివరిలోనూ చెప్పా. మన సంస్కృతిని నేను అభిమానిస్తా. అది అర్థం చేసుకోకుండా సోషల్మీడియాలో రాద్ధాంతం చేస్తున్నారని తెలిసింది. నిజంగా మీరందరూ ఆ మాటవల్ల మనస్తాపం చెందితే క్షమించండి. నిజంగా నా ఉద్దేశం అది కాదు"



"నిజామాబాద్ జిల్లా బాన్సువాడలో 'ఫిదా' తీశా. ప్రపంచ వ్యాప్తంగా ఆ సినిమాకు ఎంతో ఆదరణ వచ్చింది. కుటుంబ బంధానికి ఎంత విలువ ఇస్తామో అని చెప్పేందుకు తీసిన సినిమా.. అందులోని భానుమతి పాత్ర ద్వారా చెప్పాం. ఆ మూవీ పెద్ద హిట్. అలాగే, 'బలగం' తీసినప్పుడు తెలంగాణ సమాజం మమ్మల్ని అభినందించింది. 'ఇది మా సినిమా' అని ఇక్కడి ప్రజలుగుండెలకు హత్తుకున్నారు. అన్ని రాజకీయ పార్టీలు మాపై ప్రశంసలు కురిపించాయి. తెలంగాణ వాసిగా ఈ రాష్ట్ర సంస్కృతిని హేళనచేస్తానని ఎలా అనుకున్నారో తెలియదు. నా మాటలు తప్పుగా అర్థంచేసుకుని ఉంటే క్షమించండి. మనోభావాలు దెబ్బతిన్నాయని అనుకుంటున్నవారికి నా క్షమాపణలు".

"సినిమా రంగంలో కిందిస్థాయి నుంచి ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా ఎదిగాను. ఇటుసినిమా ఇండస్ట్రీ, అటు ప్రభుత్వానికీ మధ్యలో ఉంటూ పరిశ్రమకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నా. తెలంగాణాలో తెలుగు సినిమా అభివృద్ధి చెందడంతోపాటు, యువతకు ఉపయోగపడేలా పనిచేస్తా. ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కూడా సూచనలు చేశారు. ఆ ప్రభుత్వంతో కూడా కలిసి పరిశ్రమ అభివృద్ధికి, తెలుగు సినిమాకు సహకారమందిస్తా. ఎఫ్‌డీసీకి రాజకీయాలతో సంబంధం లేదు. ఇలాంటి అనవసర విషయాల్లోకి నన్ను లాగొద్దని తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నా" అని దిల్ రాజు పేర్కొన్నారు.

# కోలుకోవడంలో గొప్ప ఫన్ ఉంది



తనకు సంబంధించిన వ్యక్తిగత విషయాలను సమంత సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా ఆమె తన ఆరోగ్యంపై పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఇటీవల తాను చికెన్ గున్యా బారిన పడినట్లు సమంత తెలిపారు. దాని నుంచి కోలుకుంటున్నట్లు చెప్పారు. సమంత తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఇందులోభాగంగానే ఎప్పుడూ జిమ్ చేస్తుంటారు. తాజాగా ఓవైపు చికెన్ గున్యా నుంచి కోలుకుంటూనే మరోవైపు జిమ్‌లో వ్యాయామం చేస్తున్నారు. ఈ విషయాన్నే ఆమె ఇన్‌స్టా స్టోరీలో పోస్ట్ చేశారు. 'చికెన్ గున్యావల్ల వచ్చిన కీళ్ల నొప్పుల నుంచి కోలుకోవడంలోనూ చాలా ఫన్ ఉంది' అంటూ బాధతో కూడిన ఎమోజీలను పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. దీంతో ఆమె త్వరగా కోలుకోవాలంటూ అభిమానులు కామెంట్స్ పెడుతున్నారు.

ఇక సమంత నటించిన 'సిటడెల్:హనీ బన్నీ' ప్రస్తుతం'అమెజాన్ ప్రైమ్ వీడియో' వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ప్రియాంకా చోప్రా నటించిన హాలీవుడ్ సిరీస్ సిటడెల్‌కు ఇది ఇండియన్ వెర్షన్. ఈ సిరీస్‌ను సమంత ఎంతో కష్టపడి పూర్తి చేశారు. దీని తర్వాత కొంతకాలం విరామం తీసుకున్న సమంత మళ్లీ షూటింగ్స్‌లో బిజీ అవుతున్నారు. 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ఇటీవల ప్రకటించారు. అలాగే రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రానున్న 'రక్త బ్రహ్మాండ్' వెబ్ సిరీస్‌లోనూ చేయనున్నారు. ఇందులో భారీ యాక్షన్ సీక్వెన్సులు ఉన్నట్లు తెలుస్తోంది.



# ఇండస్ట్రీని వదిలేద్దామనుకున్నా!

"చిత్రపరిశ్రమను వదిలి పెట్టాలని అనుకున్నాను. కానీ నా ఆలోచనను జాతీయ అవార్డు మార్చింది"ని అంటోంది కథానాయిక నిత్యామేనన్. నటనలో సహజత్వం, మురిపించే హావభావాలతో ప్రేక్షకులకు దగ్గరైన ఈమె.. ఇటీవలే ఉత్తమ నటిగా జాతీయస్థాయిలో నిలిచిన సంగతి తెలిసిందే. మరికొద్దిరోజుల్లో 'కాదలిక్క నేరమిల్లై'తో తెరపైకి రాబోతున్న నిత్య... చిత్రపరిశ్రమను వదిలి సాధారణ జీవితం గడపాలనే కోరిక ఉందని చెప్పింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. "నాకు సినీరంగం అంటే ఇష్టం లేదు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా జీవితాన్ని ఆస్వాదించాలనేది నా కోరిక. ప్రయాణించడమంటే కూడా చాలా ఇష్టం. కొంతకాలం నుంచి అవకాశం వస్తే వేరే రంగానికి వెళ్లాలని కూడా చూశాను. కానీ నా ఆలోచనల్ని తిప్పికొట్టింది జాతీయ అవార్డు. ఉత్తమ నటిగా నాకు దక్కిన ఈ పురస్కారం నేనెంటో నిరూపించి.. నా జీవితానికి ఓ మార్గాన్ని చూపించింది" అని చెప్పుకొచ్చింది నిత్య.

తల్లిని గుర్తు చేసుకుని

# ఖుషీ ఎమోషనల్



దివంగత నటి శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్. అమీర్‌ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ జంటగా నటించిన చిత్రం 'లవ్ యాపా'. ఈ సినిమా ట్రైలర్ విడుదల శుక్రవారం ముంబయిలో వేడుకగా జరిగింది. ఇందులో పాల్గొన్న ఖుషీకపూర్ తన తల్లిని గుర్తుచేసుకొని ఎమోషనల్ అయ్యారు. "ఒకవేళ శ్రీదేవి ఈ కార్యక్రమంలో పాల్గొని ఉంటే ఏవిధంగా ఫీలయ్యేవారు?" అని విలేకరి ప్రశ్నించగా.. "నేను చాలా ఎమోషనల్‌గా ఫీలవుతా. ఇప్పుడు అమ్మ గురించి ఏమీ మాట్లాడాలనుకోవడం లేదు" అని బదులిచ్చారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న అమీర్ ఖాన్.. శ్రీదేవిపై తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ చిత్రంలో ఖుషిని చూస్తుంటే తనకు శ్రీదేవి గుర్తుకు వచ్చిందని అన్నారు.

"శ్రీదేవి అంటే నాకెంతో ఇష్టం. కెరీర్ ఆరంభం నుంచి ఆమెను అభిమానిస్తూనే ఉన్నా. ఇదే విషయాన్ని ఎన్నోసార్లు చెప్పా. ఆమెతో ఒక్కసారైనా కలిసి వర్క్ చేయాలనుకున్నా. దురదృష్టవశాత్తూ నా కల నెరవేర లేదు. ఏది ఏమైనా నేను ఎప్పటికీ ఆమెకు వీరాభిమానినే. ఇది ఖుషి చిత్రం. ఇది ఆమెకెంతో ప్రత్యేకమైన క్షణం. ఈ చిత్రాన్ని ఇప్పటికే చూశాను. ఇందులో ఖుషీ కపూర్ యాక్టింగ్ చూస్తుంటే శ్రీదేవిని చూసినట్టు అనిపించింది. శ్రీదేవి ఎక్కడ ఉన్నా ఖుషీ విషయంలో ఆమె ఎంతో ఆనందంగా ఉంటుంది. ఆమె ఆశీస్సులు వీళ్లపై ఎప్పుడూ ఉంటాయి" అని అమీర్ అన్నారు.

ప్రదీప్ రంగనాథన్ స్వీయ దర్శకత్వంలో తమిళంలో సూపర్‌హిట్ అందుకున్న చిత్రం 'లవ్ టుడే'. నేటితరం యువతీయువకుల ప్రేమ కథతో దీనిని రూపొందించారు. ఇప్పుడిదే చిత్రానికి రీమేక్‌గా 'లవ్‌యాపా' తెరకెక్కుతోంది. అద్వైత్ చందన్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రదీప్ రంగనాథన్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఫిబ్రవరి 7న విడుదల కానుంది. 2023లో విడుదలైన 'ది ఆర్చీస్'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు ఖుషీ కపూర్. అదీ డైరెక్ట్ ఓటీటీలో విడుదలైంది. ఇందులో ఆమె నటనతో ఆకట్టుకున్నారు. ఆమె నటించిన రెండో చిత్రమే 'లవ్‌యాపా'. గతేడాది విడుదలైన 'మహారాజ్'తో జునైద్ ప్రేక్షకులను అలరించారు.